22-12-56

చందా వివరములు
ఆంధ్ర దినపత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రూ.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

300612

భారతి సచిత్ర మాసపత్రిక
* చందా వివరములు *

సంవత్సరం చందా ...	10	0	0
అర్ధ సంవత్సర చందా ...	6	0	0
విడిప్రతి ...	1	0	0

మేనేజరు, భారతి,
మద్రాసు-1.

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 259 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 22-12-1956 Reg. No.M. 1118 6 పేజీలు 1 అణా

దౌష్ట్యాన్ని సహించరాదనే ప్రపంచ సంకల్పం దృఢతరమవుతున్నది

ఏ దేశమూ సైనికకూటాలపై ఆధారపడ నవసరం లేదని సమితిలో నెహ్రూ స్పష్టీకరణ

న్యూయార్కు, డిసెంబరు 20: దుష్టం అనుకున్నది నేనినీ సహించనంతగా ప్రపంచ సంకల్పం బలపడింది. ఈజిప్టు హంగరీ సంఘటనలతో, ఐక్యరాజ్య సమితిని పరీక్షాసమయంలో ధైర్యంగా నిలవగలదని నిరూపించుకుంది. ఈనాడు ఏ దేశమూ సైనిక కూటాలలో సంఘంలో చేరి పరాయి ఆయుధబల రక్షణపై ఆధారపడవలసిన పనిలేదు. సకల దేశాలూ, సకల సమస్యలలోనూ ఆదర్శాలను విడనాడ నవసరంలేకుండా పరస్పర సహనంతో, సహజరీతిని తగవులు పరిష్కరించుకోగల అవకాశం ఉంది, అని భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఐక్యరాజ్య సమితి సభలో ఉపన్యసించారు.

మొదట సమితి ప్రతినిధులను సమావేశపరిచి శ్రీ నెహ్రూచేత ఉపన్యాసం ఇప్పించాలనుకున్నారు. కాని అందరూ శ్రీ నెహ్రూ ఉపన్యాసం వినాలని కుతూహలపడినందువల్ల, సమితి సభాభవనంలోనే సమావేశం ఏర్పాటు చెయ్యవలసి వచ్చింది.

శ్రీ నెహ్రూ దేశీయదుస్తులు ధరించి సమితికి వెళ్ళారు. వారినివాగౌరవం మేరదటభారతప్రతినిధి శ్రీ అర్జున్ లాల్ బిందు చేశారు. బిందుకు సమితి ప్రతినిధులందరినీ ఆహ్వానించారు. తరవాతి సమితి సమావేశానికి వెళ్ళారు.

సమితి సభాభవనం వద్ద అధ్యక్షుడు వాన్ వైడేయకిన్ కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ శ్రీ నెహ్రూకు స్వాగతమిచ్చి ఉపన్యాస వేదికవద్దకు తీసుకువెళ్ళారు.

సభఅంతా, ప్రేక్షకుల స్థానాలతో సహా క్రిక్కిరిసి పోయింది.

ఒక్క పోర్చుగీస్ ప్రతినిధి మినహా మిగతా సమితి సభ్యుల ప్రతినిధులందరూ సభకు వచ్చారు.

శ్రీ నెహ్రూ సభ ప్రవేశించగానే అందరూ లేచి నిలిచి హర్షధ్వానాలు చేశారు.

వాన్ వైడేయకిన్ శ్రీ హామర్షెల్డు స్వాగతవచనాలు పలికారు.

శ్రీ నెహ్రూ ప్రసంగం ఆరంభంలో ఐక్యరాజ్య సమితి పదకొండేళ్ళలో ఎలా వృద్ధి చెందినది వివరించి ఇలా అన్నారు:

"ముఖ్యంగా ఈ సంవత్సరం, ప్రపంచ వ్యవహారాలలో ఐక్యరాజ్య సమితి మరింత ప్రముఖస్థానం ఆక్రమించి దవాలి.

"సమితి ఏ అద్భుతకార్యాలూ చేసి ఉండకపోవచ్చు. కాని సమితి అసేది ఒకటి ఉండడమే ప్రపంచానికి చాలు.

"అంతే కాదు; సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా నిలిచి, చివరివరకూ పరిష్కరించడానికి కృషి చెయ్యగలదని సమితి ఇటీవల నిరూపించుకుంది.

"ఇటీవల కొద్ది సంవత్సరాలలో జరిగిన ఘట్టాల్లో ఇదొకటి ఎంతో తారస్థాయిది.

"అప్పుడప్పుడు కొందరికి రుచించని నిర్ణయాలను సమితి చెయ్యవచ్చు. అవి మీకో నాకో హితవు కాకపోవచ్చు. కాని ప్రపంచంలో అందరికీ సమిష్టి ప్రాతినిధ్యం వహించే ఇటువంటి సంస్థ ఉండడం, అది సమస్యలను క్షుణ్ణంలో పరిష్కరించకపోయినా, పరిష్కారానికి ప్రయత్నించడం, చివరకు కనీసం సమస్యలను పరిష్కారం కావడంవల్ల ఘోరాలు ఏవీ జర

(5 వ పేజీ 5 కాలం చూడుడు)

ద. ఆఫ్రికాలో ప్రజపైకాల్పులు

నాయకుల విచారణ వాయిదా

జొహాన్స్‌బర్గ్, డిశంబరు 20: దక్షిణ ఆఫ్రికా ప్రజానాయకుల విచారణ సందర్భంలో ప్రదర్శనలు చేసిన ప్రజలమీద పోలీసులు కాల్పులు సాగించారు. లాఠీ ప్రయోగం చేశారు. ఇందుకు ఫలితంగా అనేకమంది గాయపడ్డారు. ఇందులో 18 మంది ఆఫ్రికన్‌లను, 4 గురు యూరోపియన్‌లు ఆస్పత్రిలో చేర్చారు. ఈ నలుగురు తెల్లవాళ్లలోను ఇద్దరు పోలీసులు.

ఈ గాయపడినవారిలో ఒక స్త్రీ గూడా ఉంది. ఆమె నీగ్రో. గర్భిణి. ఇక ప్రజానాయకుల విచారణను వేసవి తిరిగి రేపటికి వాయిదా వేశారు. నిన్నగూడా ఇట్లానే ఈ విచారణ వాయిదా పడింది.

ఈజిప్టులో సమితి సేనల ఖర్చు

సభ్యులంతా భరించాలని నిర్ణయం

న్యూయార్కు, డిశంబరు 20: ఈజిప్టు సమితిసేనలకు అయ్యే ఖర్చులలో మొదటి కోటి డాలర్లను సమితి సభ్యులు అంతా భరించాలని నేడు ఈ సమితి పరిపాలక సంఘం తీర్మానించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 57 రాజ్యాలు ఓటుచేశాయి. 8 రాజ్యాలు వ్యతిరేకంగా ఓటుచేశాయి. 9 రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

వ్యతిరేకంగా ఓటు చేసినరాజ్యాలు: (1) రష్యా (2) యుక్రెయిన్ (3) అల్బేనియా (4) బల్గేరియా (5) బైలోరష్యా (6) జెకోస్లావేకియా (7) పోలండు (8) రుమేనియా. తటస్థంగా వున్న రాజ్యాలు. (1) దక్షిణ ఆఫ్రికా (2) బ్రిటన్ (3) బెల్జియం (4) కంబోడియా (5) ఈజిప్టు గ్రీసు (6) ఇజ్రాయిల్ (7) ఇటలీ (8) టర్కీ.

అయితే ఈ ఖర్చులను ఇట్లాప్రస్తుతం ఈ రాజ్యాలు భరించినా, అనంతరం ఈ సైన్యం ఏర్పడ్డానికి బాధ్యతలు ఎవరివో తేల్చి, వారి దగ్గరనుంచి ఈ డబ్బును తీయగా పనులు చేస్తారు.

గాజానుండి ఇజ్రేల్‌ను తొలగించాలి

అమ్మాన్, డిశంబరు 20: గాజా నుంచి ఇజ్రేలీ దురాక్రమణ సైన్యాలు లోలగే దాకా కూయల్‌ను బాగు చెయ్యడానికి ఒప్పుకోవద్దని జోర్డాన్ నేడు ఈజిప్టు, సిరియా, సౌదీ అరేబియాలను కోరింది. ఈ గాజాతో పాటే అకాబాఖాతంలోని రెండు ద్వీపాలను గూడా ఇజ్రాయల్ ఖాళీ చేసి పోయేట్లు గూడా చూడాలని కోరింది.

సైప్రస్ పథకానికి గ్రీస్ నిరాకరణ

లండన్, డిశంబరు 20: సైప్రస్‌ను గూర్చి బ్రిటను ప్రకటించిన రాజకీయ సంస్కరణలను గ్రీసు తిరస్కరించింది. టర్కీ ఆమోదించడానికి సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది.

ఫ్రెంచి ప్రభుత్వ రాజీనామా ఆమోదం

పారిస్, డిశం 20: ఫ్రెంచిప్రభుత్వపు విదేశ విధానాన్ని జాతీయ కౌన్సిల్ 119 వోట్ల అధిక సంఖ్యతో ఆమోదించింది.

పాక్‌కు మళ్లీ తలవంపులు

సేనలు రానివ్వడానికి నాసర్ నిరాకరణ

కైరో, డిశంబరు 20: సమితి సైన్యాలలో పాకిస్తాన్ సైన్యాలను గూడా చేర్చరించేందుకు, ఒక్క పాకిస్తానే గాక, బాగ్దాద్ సంధి రాజ్యాలు గూడా ప్రయత్నించాయట గాని, ఈజిప్టు ఈ సైన్యాలను తిరస్కరించినందువల్ల తిరిగి పాకిస్తాన్‌కు శృంగభంగం అయినట్లు తెలుస్తున్నది.

ఆదిలో ఈ సైన్యాన్ని నిర్మిస్తున్నప్పుడు పాకిస్తాన్ తన సైన్యాలను గూడా ఇందులో చేర్పించాలని మహా ఉబలాట పడింది. కాని అప్పుడు సమితి కార్యదర్శి ఈ పాకిస్తాన్‌ను సైన్యాలను పంపే రాజ్యాల జాబితాలో చేర్చలేదు.

అయితే ఈమధ్య సమితి సేనాని జనరల్ బర్న్స్ తనకు ఇంకా సైన్యాలు కావలసివస్తాయన్నారు. అప్పుడు తిరిగి పాకిస్తానూ, పాకిస్తాన్ యొక్క బాగ్దాద్, మనిలా మిత్రులు తిరిగి తమ ప్రయత్నాలు చేశారు. ఈసారి పాకిస్తాన్ సైన్యాలను పంపించాలని కోరారు. కాని లాభం లేకపోయింది. పాకిస్తాన్ సైన్యాలను తాను అంగీకరించేదీ లేదని ఈజిప్టు ఖచ్చితంగా తెలియజేసింది. అప్పుడు కెనడా సైన్యాలను పంపించారు. పాకిస్తాన్, పాకిస్తాన్ మిత్రులు ఇంకోసారి తిలలు వాల్చేసుకున్నారు.

పంచాయతీ వార్డుల పునర్విభజన

ఇప్పుడు కూడదని ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 20: పంచాయతీలలో వార్డుల పునర్విభజనగాని సాధారణ కేటాయింపుగాని, స్థానాలను పెంచడంగాని, పంచాయతీ ఎన్నికల సమయంలో జరగరాదని ఇటువంటి మార్పులు అవసరమయితే పంచాయతీ ఎన్నికలు జరిగిన మొదటి రెండేళ్లలో చేయాలనీ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలుపుతున్నది. పంచాయతీ ఎన్నికలు ఇప్పటికి కూడా యింకా పూర్తి కాలేదు గనుక మార్పులు ప్రారంభించాల్సి వస్తే తిరిగి ఎన్నికలు వాయిదా పడవలసి వస్తుందని, లేకపోతే అదనపుఖర్చు కాగలదని, ఈ ప్రకటనలో పేర్కొన్నది.

రాష్ట్రంలోని 12 వేల పంచాయతీలలోను సగానికి ఎన్నికలు జరిగాయి. తతిమ్మావాటికి జరుగుతున్నాయి.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసమితి చర్చ

కరాచీ, డిశం 20: భద్రతాసమితి కాశ్మీరు సమస్యను చర్చించేటప్పుడు పాకిస్తాన్ తిరుగుబాటు వాదించడానికి, విదేశమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ పాక్ ప్రతినిధి వర్గ వాయకుడుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది.

న్యూఢిల్లీ, డిశం 20: గనులో రక్షణ చర్యలకు సంబంధించిన నిబంధనల సవరణకు తగు సూచనలు చేసే నిమిత్తం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించటం సంభవమని కార్మికమంత్రి శ్రీఖందూభాయ్ దేశాయ్ లోక్ సభలో చెప్పారు.

హైదరాబాదు తపోభూమి

ప్రయాణీకుల జాగరణం

హైదరాబాదు, డిశంబర్ 20: ఆంధ్ర ప్రదేశ్ లో 1955-56 లో ప్రతి ఒక్క రైలు మార్గంలోను మైలుకు సుమారు 16 లక్షల మంది ప్రయాణం చేసినట్లు రైల్వే అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 2800 మైళ్ల రైలుమార్గం వున్నది. కొంతి సెంట్రల్ రైల్వే అధీనంలోను మరి కొంత దక్షిణరైల్వే అధీనంలోను వున్నది.

సరుకుల రవాణా కూడా 1955-56 లో చాలా ఎక్కువగానే జరిగింది. ప్రతి రైలు మార్గంలోను మైలుకు దాదాపు 20 లక్షల టన్నుల సరుకు రవాణా అయింది.

ఆంధ్ర-తెలంగాణాల విలీనీకరణతో హైదరాబాదుకు రాయలసీమ కోస్తా జిల్లాల నుంచి ప్రజల రాకపోకలు ఎక్కువైనాయి. అయితే రైలు సౌకర్యాలు మాత్రం చాలా తక్కువ. హైదరాబాదు చేరాలంటే ఇంచుమించు ఒక "తపస్సు" వంటిదని ఒక ప్రయాణికుడన్నాడు. ఏరాష్ట్ర రాజధాని చేరుకోవాలన్నా ఆరాష్ట్ర ప్రజలకంటే ఇబ్బంది వుంటోంది.

పైగా రైళ్లు రావడం కూడా తగిన ఆలస్యం. వాల్తేరు-రాయపూరు బండి సంగతి చెప్పక్కర్లేదు. రోజూ మామూలుగా ఉదయం 9.40 నిమిషాలకు రావలసివుంటే రెండుగంటలు ఆలస్యంగా వస్తుంది. తరుచు మధ్యాహ్నం 2 గంటలకు కూడా వస్తూ వుండడం అలవాటు.

విచారణ లేకుండా 6 నెలల నిర్బంధం

హంగరీ పోలీసులకు విచ్చలవిడి అధికారాలు

బుడాపెస్ట్, డిసెంబరు 20: శాంతి భద్రతలకు భంగం కలిగించేవారిని ముఖ్యంగా ఉత్పత్తిని నిరోధించే వారిని ఇకనుంచి విచారణ లేకుండా నిర్బంధించే స్వేచ్ఛాధికారం పోలీసులకు లభింపజేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఒక వుత్తర్వును గెజిట్‌లో నేడు ప్రకటించారు. దీని ప్రకారం పోలీసు అధికారులనిపాల్సు పై నేరారోపక ఉద్యోగి యీ నిర్బంధానికి అనుమతిస్తూ ఆదేశిస్తారు. ఈ వుత్తర్వు ఏడాదిపాటు అమలులో వుంటుంది.

రష్యన్ సైన్యాలు వెళ్లిపోతాయని ఆశ

వైమాత్, డిసెంబరు 20: రష్యన్లు హంగరీ విడిచి వెడతారని తాను నమ్ముతున్నట్లు హంగరీ విదేశమంత్రి శ్రీ ఇమ్రిమోహోర్వాత్ బుడాపెస్టు వెడుతూ ఇక్కడ ఆగిన సందర్భంలో చెప్పారు.

సమితిలో హంగరీ సమస్య చర్చించడం సమితి ప్రణాళికకు అనుగుణంగా లేదనీ, రష్యా సహాయంతో విప్లవాన్ని అణచడం, కేవలం హంగరీ ఆంతరంగిక విషయమని అన్నారు. హంగరీ శరణార్థుల గురించి గాని, హంగరీ ఆటగాండ్ల జట్టు సభ్యులు స్వదేశం తిరిగి పోవడానికి ఇష్టపడకపోవడం గురించి గాని ఆయన ఏమీ మాట్లాడలేదు.

లండన్‌లోని హంగరీ రాయబార కార్యాలయంలో శ్రీహోర్వత్ రెండు రోజులుంటారు.

బ్రిటిష్ ఫ్రెంచి సామ్రాజ్యవాదులు ఈజిప్టుపై నిష్కారణంగా సాగించిన దౌష్ట్య ఫలితం

నాగార్జునసాగరం కూలీలకు చౌకగ ధాన్యం

మరికొన్ని సదుపాయాలు: మంత్రి వాగ్దానం

హైదరాబాదు, డిశం 21: నాగార్జున సాగరం ప్రాజెక్టులో పని చేసే కూలీలు అందరికీ సరసమైన ధరలకు ఆహార ధాన్యాలు లభించేటట్లు వారంరోజులుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. పబ్లిక్ వర్క్స్ శాఖద్వారా పని చేస్తున్న కూలీలకు వేయి ఇళ్లు కట్టడానికి అవసరమయిన కలప, వెదురు, బొంగులు నాగార్జునసాగరం నిర్వహణ సంస్థకు ప్రభుత్వం సరసమయిన ధరకు లభింపచేస్తారు. విద్య వైద్య సౌకర్యాలు, ఇతర కనీస అవసరాలు లభింపచేయడానికి సర్వదా కృషి చేస్తారు. మీరు ఏ రాజకీయ పక్షాల వలలోను పడకుండా మీ కష్ట సుఖాలను ప్రభుత్వంతో చెప్పుకుంటూ లక్షలాది పేద ప్రజానీకానికి అన్నివస్త్రాలు కల్పించే యీ బ్రహ్మాండమైన ప్రాజెక్టు సత్వరంగా పూర్తి చేయడానికి తోడ్పడాలి" అని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న సాయంత్రం నాగార్జున సాగరం కార్మిక వాడలో మాట్లాడుతూ చెప్పారు. సభకు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కమ్యూనిస్టు వలలో పడవద్దు

సభాధ్యక్షుడు ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మహోపకారాలను గుర్తించి కార్మికులు, కమ్యూనిస్టుల వలలో పడరాదని హెచ్చరించారు. శ్రీ వరదారెడ్డి అదే సలహా యిచ్చారు. కార్మికులు తమపని చేసినా కంట్రాక్టర్లు ప్రభుత్వోద్యోగులుకూడా వారంవారం జీతాలను బట్వాడా చేయడం లేదనీ, పని చేసిన రోజులుకూడా డబ్బు ఎగవేస్తున్నారనీ మధ్యవర్తులు విపరీతమైన ధరలకు బియ్యం అమ్ముతున్నారనీ, వైద్యసౌకర్యాలు, నివాసవిధానాలు సరిగాలేవని మంత్రికి విన్నవించారు.

మంత్రి సావధానంగా విని వారికి ఇలా చెప్పారు:

"ఇది నిన్న మొన్నటివరకు పరసంచారానికి తగినస్థలంగాదు. ఈనాడు ఇక్కడ ప్రజల శ్రేయస్సుకోసం ఒక బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి అనేకమంది కష్టజీవులు పనిచేసే కర్మక్షేత్రంగా మారిపోయింది. ఈ అడవిలో మీకు కావలసిన సౌకర్యాలు చేయడంలో కొంచెం ముందు వెనుకలు జరుగవచ్చును. మీ కష్టాలను పురస్కరించుకుని లాభం పొందాలని యత్నించే వందవపరుల వలలో మీరు పడకుండా జాగ్రత్తతో సహనంతో సానుభూతితో మీరు పనిచేస్తే మీ పాట్లు గడుపుకోవడమేగాక అనేకమంది పేదరైతులకు అన్నోదకాలు ఇచ్చే ప్రాజెక్టును వీరు త్వరగా పూర్తి చేసిన వారవుతారు. ఇది పక్షపాతంగా వుంటుంది."

అసంతృప్తి, పాఠశాల

ఈ లోపల మీకు సాధ్యమయిన సౌకర్యాలు ప్రభుత్వం చేస్తుంది. 80 మంది రోగులుండటానికి వీలయ్యే ఆస్పత్రికి పునాది పడుతోంది. ఒక ఉన్నత పాఠశాల రెండు మాధ్యమిక పాఠశాలలు వస్తున్నాయి. మీకు మజ్జిగ, పాలు, దొరకడానికి యీ దగ్గరలోనే ఒక పశు, పాలక క్షేత్రాన్ని పెట్టే సన్నాహాలు చేస్తున్నాం. ఒక సినిమాహాలు కడుతున్నారు. దగ్గరవున్న అడవిలో మీకు వంటచెరకు సులభంగా లభించే ఏర్పాట్లు చేస్తాం. మీకు వెంటనే పరసమైన ధరలకు బియ్యం దొరికే ఏర్పాట్లు చేస్తున్నాం. మీకు ఏమి యినా కట్టాలంటే అధికారులకు చెప్పండి. సమ్మెలు చేయాలనే వారి దురోచ్చేశలను పాటించకండి."

నెహ్రూ ఈడెన్ చర్చలు

సోమవారం చెక్కర్స్‌లో

లండన్, డిశంబరు 20: బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్, భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూలమధ్య సోమవారం నాడు చెక్కర్స్‌లో సమాలోచనలు జరుగుతాయి. అందు నిమిత్తం బ్రిటిష్ ప్రధాని రేపే అక్కడికి బయలు దేరిపోతున్నారు. సోమవారంనాడు శ్రీ నెహ్రూ అక్కడికి భోజనానికి వెడతారు. అప్పుడు ఈ సమాలోచనలు జరుగుతాయి.

అమెరికానుంచి భారతదేశానికి పోతూ శ్రీ నెహ్రూ ఇక్కడికి యీ నెల 24 న వస్తారు. అప్పుడు ఈ సమాలోచనలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సందర్భంలో వీరు ఏమి చర్చిస్తారో చెప్పవలసిందని బ్రిటిష్ కామన్సు సభలో టోరీ సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అది తమకు తెలియదని కామన్‌వెల్తు వ్యవహారాలు ఉపమంత్రి సమాధానం ఇచ్చారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్‌ను గురించి సమితి తీర్మానాల అమలును గురించి శ్రీ నెహ్రూతో సర్ ఈడెన్ చర్చిస్తారా అని పట్టలేని లేని ఒక టోరీ ఫెడారిక్ బెన్నెట్ అనే ఆయన ప్రశ్నించాడు. "వారు ఏమి చర్చించేది నాకు తెలియదు" అని కామన్‌వెల్తు వ్యవహారాల ఉపకార్యదర్శి సమాధానం ఇచ్చారు.

"కాశ్మీర్ విషయంలో ఒక ఆరు తీర్మానాలను భారతదేశం ఇంకా అమలుపరచాల్సే వున్నదే" అని ఈ బెన్నెట్ ఇంకోప్రశ్న వేశాడు. అప్పుడు టోరీపక్షీయులు అవహేళన చేశారు.

భారతదేశానికి సాంకేతిక సహాయం

న్యూఢిల్లీ, డిశంబరు 21: రష్యా, అమెరికా, బ్రిటను, కెనడా, పశ్చిమ జర్మనీ, తూర్పు జర్మనీ, జపాను, స్వీడన్, ఇటలీ మొదలైన ఎన్నో దేశాలు భారతదేశానికి సాంకేతిక సహాయం చేయడానికి అంగీకరించాయని, దేశంలో పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడతామన్నాయని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎన్. హా నేడు లోక్ సభలో వెల్లడి చేశారు.

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు

అధ్యక్షుడుగా నరోత్తమరెడ్డి ఎన్నిక

హైదరాబాదు, డిశం 29: రాజ్యసభసభ్యుడు, గోల్కొండ పత్రిక సంపాదకుడు అయిన శ్రీ యస్. నరోత్తమ రెడ్డి హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా నిన్న ఎన్నికైనారు. అధ్యక్షస్థానానికి శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు శ్రీ అచ్యుతరెడ్డిని ప్రతిపాదించగా వారు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొని ఏకగ్రీవముగా ఎన్నికజరుపుటకు తోడ్పడ్డారు.



ఇంతవరకు అధ్యక్షుడుగావున్న శ్రీ జె. వి. నరసింగరావు మంత్రివర్గంలో చేరి అధ్యక్ష పదవికి ఇచ్చిన రాజీనామాను సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతన ప్రారంభమైనది. నూతన అధ్యక్షుస్థానానికి శ్రీ నరోత్తమరెడ్డి పేరును శ్రీ షాబుద్దిన్‌ఖాన్ ప్రతిపాదించారు. శ్రీ రంగారావు బలపరిచారు.

తాము అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత ప్రదేశ్ కాంగ్రెసు సాధించిన విజయాలను శ్రీ నరసింగరావు వివరించారు. గత మూడు సంవత్సరాలలో సభ్యులు తమకు ఇచ్చిన చేయూతకు సహకారానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇందువల్ల కాంగ్రెసు వ్యవస్థ పటిష్ఠమైనదన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు యువజనులకాళ, మహిళాశాఖలు శక్తివంతంగా పనిచేసినవని భారతజాతీయ కార్మిక కాంగ్రెసుతో సన్నిహిత సంబంధం, అంగీకారం కుదిరాయని చెప్పారు. గత రెండు సంవత్సరాలలో కాంగ్రెసు సభ్యత్వం పాలుగింతలు పెరిగిందన్నారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘం ప్రదేశ్ ప్రతినిధుల నియామకం, లోక్ సభ శాసనసభ కాంగ్రెసు అభ్యర్థులను ఏకగ్రీవాభిప్రాయంతో నిర్ణయం చేయ

(5 వ పేజీ 3 కాలం చూడుడు)

అంతరిక్షం అతిక్రమణ

పోర్చుగల్‌కు భారత హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబరు 21: పోర్చుగీసు విమానాలు యిరవుందు భారత సరిహద్దులను అతిక్రమించే పక్షంలో ఎలాంటి హెచ్చరికలు లేకుండానే చర్య తీసుకోవటం జరుగుతుందని భారత దేశం పోర్చుగల్‌కు తెలియజేసింది. విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ కుమార్ చాందా ఈవిషయాన్ని లోక్ సభలో ప్రకటిస్తూ, యీ విధమైన ఒక పత్రాన్ని యీ నెల 16 న యిక్కడి ఈజిప్టు రాయబారి ద్వారా పోర్చుగల్ కు పంపామని చెప్పారు.

ఇలా అవటంలో భారత ప్రభుత్వం ఉద్దేశించిన చర్యను వివరించవలసినదిగా చాలామంది సభ్యులు పట్టుపట్టారు. దీనికి శ్రీ చాందా సమాధానం చెప్తూ ఏ విధమైన చర్యను తీసుకునేదీ తెలుసుకునేందుకు గౌరవ సభ్యులు ఓపిక పట్టాలని కోరారు.

శ్రీ చాందా యింకా యిలా అన్నారు "పోర్చుగల్ విమానాలు భారతి సరిహద్దును అతిక్రమించినందుకు భారతదేశం లోగడ అనేక పర్యాయాలు నిరసన తెలియజేసింది. అయితే పోర్చుగల్ వీటిని త్రోసిపుచ్చింది. వాస్తవానికి యీ అతిక్రమణలు జరిగాయనీ, యిని యింకా కొనసాగుతున్నాయని గూడా తాను విశ్వసించినటు భారత ప్రభుత్వం పోర్చుగల్‌కు తెలియజేసింది. ఈ అతిక్రమణల జాబితాను గూడా పోర్చుగల్‌కు పంపాము.

ఇక ముందు యిలాటి అతిక్రమణలను నివారించటంలో భారత చర్యలయూలంగా తటస్థించే ఎలాంటి పరిణామాలకు గూడా భారతదేశం బాధ్యత వహించదలేదు. దీనికి పోర్చుగీసు ప్రభుత్వమే పూర్తి బాధ్యతను వహించదలసి ఉంటుంది.

ఎక్సైజు సుంకం రాష్ట్రాల్లో పంపిణీ

ఢిల్లీ, డిశంబర్ 20: అగ్గిపెట్టెలు, పొగాకు, కాక తైలాలపై కేంద్రం వసూలుచేసిన మొత్తం ఎక్సైజు సుంకాలలో నూటికి 40 వంతులు రాష్ట్రాల్లో పంపిణీకి అనుమతించే బిల్లును లోక్ సభ ఆమోదించింది. ఆర్థిక విచారణసంఘ సిఫార్సుప్రకారం (1957-58 లో) యీ పంపిణీ జరుగుతుంది.

ఈ సంఘ కాలికల సూచనలను బట్టి తుది సిఫార్సుల స్వరూపం అవగతం కాలేదనీ, అధిక వాటాను కోరే సభ్యులు తమ తమ వాదాలను సంఘానికి నివేదించాలనీ రెవెన్యూ, రక్షణ శాఖల మంత్రి శ్రీ ఎ. సి. గుహా చెప్పారు.

ప్రకటన

భువనేశ్వరంలో (పూరి జిల్లా ఒరిస్సా రాష్ట్రము) ఆంధ్రపత్రిక, పచిత్ర వారపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ డి. వి. రమణమూర్తిగారిని మా ఏజంటుగా నియమించియుంటిమి.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ - కమ్యూనిటీ డెవలప్‌మెంటు-సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లుగా స్త్రీల నిరూపకము.

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా జిల్లాలలో సోషల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసు, మరియు కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖలలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లుగా 40 మందిని (స్త్రీలను) నియమించుటకు గాను 1957 జనవరి 10 వ తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు ప్రస్తుతానికి తాత్కాలికము. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణాజిల్లాలలో 15 సంవత్సరములకు తక్కువ కాకుండ నివసించిన వారుమాత్రమే దరఖాస్తు చేయవలెను.

పూర్వము హైదరాబాదు ప్రభుత్వములో తగ్గింపబడిన ఉద్యోగులలో ఈ దిగువ అర్హతలు కలిగియున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును. అట్టివారు వారి దరఖాస్తులను హైదరాబాద్ - దక్కన్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ద్వారా పంపవలెను.

యోగ్యతలు : ఏరికగ్నైజ్‌డ్ యూనివర్సిటీలో సైనూ బ్యాచులర్ డిగ్రీ పాండియుండవలెను లేదా ఇంటర్మీడియేటు పరీక్ష ప్యాసయియుండి కనీసం పాంక్షిక సేవలో 8 సం॥ల క్షుణ్ణమైన అనుభవము వుండవలెను. 8 సంవత్సరములు కనీసము సాంఘిక సేవలో క్షుణ్ణమైన అనుభవమున్నచో మెట్రిక్యులేషన్ ప్యాసయిన వారు కూడా ధరఖాస్తు చేయవచ్చును. యింటర్మీడియేటు, గ్రాడ్యుయేట్లనుండి కావలసిన ధరఖాస్తులు రాకపోయినచో, పైవారి యొక్క ధరఖాస్తులు కూడ ఆలోచింపబడును. దరఖాస్తుదార్లకు తెలుగు తెలిసియుండవలెను.

వయస్సు : 1957 జనవరి 1 వ తేదీకి 21 సం॥లు పూర్తివయసు కలిగియుండవలెను. మరియు ఆ తేదీ నాటికి 45 సం॥ల వయస్సు నిండియుండరాదు.

జీతము: నెలకు రు. 125-5-200వంతున మూలాలవెన్నుతో యివ్వబడును.

అభ్యర్థులు సెలెక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా వుండవలెను. ఇంటర్వ్యూ తేదీయు, స్థలమును తరువాతి తెలుపబడును. ఈ ఇంటర్వ్యూకు హాజరగుటకు రాకపోతే ఖర్చులు యివ్వబడవు. బాగులైన దరఖాస్తులు ప్రథమదృష్టి తీసివేయబడ్డవారు అర్హులని తోచినవారికి ఇంటర్వ్యూకు పిలువవచ్చును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు 6 నెలల కాలము ప్రొబేషనరీ పీరియడ్‌లో పనిచేయవలసి యున్నది. ఆయా అభ్యర్థికి యివ్వబడు పనుల నెరవేర్చుటలో గల సామర్థ్యమునుబట్టి అభ్యర్థుల ఉద్యోగకాలము పొడిగించుట, ఆధారపడియుండును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు కనీసము మూడు సం॥ల కాలము ఉద్యోగములో నుండగలరని ప్రభుత్వమునకు ఒక బాండు వ్రాసి యివ్వవలెను.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరిలో నుండవలెను. అందులో అభ్యర్థి పూర్తి పేరు, ఆమె తండ్రి పేరు, ప్రస్తుతపు చిరునామా, ఇంటిఅడ్రసు, పుట్టిన తేదీ స్థలము, విద్యార్హతలు మరియు సాంఘిక సేవలో అనుభవమున్నచో వాటి వివరములు తెల్పవలెను. మరియు జరిగిన ఐదు సంవత్సరములలో అభ్యర్థి ఎక్కడైన 1 సంవత్సరముకన్న ఎక్కువ కాలమున్నచో ఆ అడ్రసు తెల్పవలెను యిదివరకు పనిచేసినచో వాటి వివరములు న్నూ దరఖాస్తులలో వ్రాయవలెను. డిగ్రి, మార్కుషీట్, సర్టిఫికెట్, వయస్సు నూచించుటకు అట్టెస్టు కాబడిన సర్టిఫికెట్లకాపీలను ధరఖాస్తుతో జతపరచి పంపవలెను.

ప్రభుత్వమువారి ఖజానాలో యే శాఖలోగాని లేక సేటుబ్యాంకులోగాని "L.I.A. Receipts on account of Community Development Projects-National Extension Service and Local Development Works. A. Community Development Projects b. Other receipts" అనుహెడింగు క్రింద రు. 5/- రుసుము చెల్లించి పొందిన రశీదు దరఖాస్తువంట జతపరిచి పంపవలెను. షెడ్యూల్డు కులము, లేక షెడ్యూల్డు తెగ లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు ఆ విషయము దరఖాస్తులో స్పష్టముగా తెలుపవలెను. ఈ తెగలకు చెందిన అభ్యర్థులు రెట్టి ఫీజును చెలించవలసిన కర్కరలేదు. దరఖాస్తులు అసిస్టెంటు సెక్రటరీ ఆంధ్రప్రదేశ్, పానింగ్ అండ్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు, హైదరాబాద్ వారికి పంపవలెను.

అట్టెస్టు చేయబడిన ముఖ్యమైన యోగ్యతాపత్రముల కాపీలు మాత్రమే దరఖాస్తుకు జతపరచి పంపవలెను.

సి. నరసింహం,
ప్రభుత్వ అడిషనల్ డెవలప్‌మెంటు కమిషనరు & సెక్రటరీ,

చిరుతపులుల పెంపకం

భారతప్రభుత్వ యోచన

హైదరాబాదు, డిసెంబరు 19: చిరుతపులులకు ప్రసిద్ధికెక్కిన తెలంగాణా అరణ్యాలలో ఇప్పుడవి మచ్చుకైనా కూడా కనుపించటంలేదు. బొంబాయి, కలకత్తా, బెంగుళూరు జంతు ప్రదర్శనశాలలో మాత్రం పులులుగో, ఏదో ఆ తెగకు చెందిన జంతువులున్నాయి

అసలీ జంతువులే నిశ్శేషంగా నాశనమైపోతాయేమోనని భారత ప్రభుత్వం ప్రదర్శనశాలలలో ఉన్న ఆడా మొగా జంతువులను ఒకచోట చేర్చి సంతానోత్పత్తి చేయించాలని ప్రయత్నిస్తోంది.

ఇలా పెరిగే వీటి సంతతిని తిరిగి అడవులలో ప్రవేశపెడతారట.

ఒంగోలు పాఠశాల విద్యార్థి ఆత్మహత్య

ఒంగోలు, డిసెంబరు 17: ఒంగోలు పి. వి. ఆర్. పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో పాలుగవ ఫారమ్ చదువుతున్న కె. వి. రమణయ్య వయస్సు (15) నిన్న పాయంకాలం తన ఇంటిలో ఉరి పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విద్యార్థి మృతికి సంతాప సూచకంగా ఉన్నత పాఠశాల ఈ రోజున మూసివేయడమైనది. (స్వ. వి.)

నేడే చూడండి.
పారగన్ & ప్రభాత్ (మద్రాసులో)
పాహిమి ప్రొడక్షన్సువారి
అమర్షసందేశం (తెలుగు)
3 ఆటలు.
తారాగణం: పద్మిని, శ్రీరంజని, రేలంగి

"ఆంధ్రమహిళ" తెలుగు స్త్రీల మాసపత్రిక. ఆంధ్ర మహిళాసభ మైలాపూరు, మద్రాసువారిచే ప్రచురింపబడునది. జనవరి ప్రత్యేక సంచికతో సహా సాలు చందా రూ 6/-.

ఏజెంట్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాజధాని నుండి వెలువడుచు, అధిక ప్రచారములో నున్న ఇంగ్లీషు దినపత్రిక "దక్కన్ క్రానికల్" అమ్ముటకు గాను ఆంధ్ర కోస్తా జిల్లాలలోను మరియు రాయలసీమలోను ఏజెంట్లు కావలెను. వివరములకు జనరల్ మేనేజరు, 'దక్కన్ క్రానికల్' సికింద్రాబాద్ వారికి వ్రాయుడు.

ఆంధ్ర యూనివర్సిటీ
హెండరు నోటీసు

భారతదేశములోని ప్రాచీన గ్రంథములనుండి తెలుగులెటర్స్" తెలుగులో ముద్రించు నిమిత్తమై రిజిస్ట్రార్ ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు వారిచే 17-1-1957 మ. 1 గంటవరకు సీల్డు టెండర్లు అందుకొనబడును. తదితర వివరములకు రిజిస్ట్రార్ వారికి వ్రాయుడు.
యూనివర్సిటి } (వి. సింహాచలరావు),
ఆఫీసు, వాల్తేరు } డిప్యూటి రిజిస్ట్రార్.

మదరాసు రేసులు
1956-57.
(S.I.T.C. రేసింగు రూల్సు ప్రకారం)
డిసెంబరు సమావేశం
ఆదివారం 23-12-56
"పి. వజేశన్ మెమోరియల్" కప్
"స్టూపర్డ్సు" కప్
ఆదివారం 30-12-56
ది "మద్రాసు" కప్.

1957 ఫిబ్రవరి 2 వ తేదీనుండి 1957 ఫిబ్రవరి 9వ తేదీవరకు విశాఖపట్నంలో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో సముద్రమువైపు ఫిరంగుల ప్రయోగం అభ్యాసం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించింది.

షెడ్యూలు

1. సముద్రం వైపు ఫిరంగి కాల్పుల అభ్యాసం అనుమతింపబడిన సముద్ర ప్రాంతపు సమీప తీరపు భాగం.
అ: భూమిప్రాంతం.
మహారాణిపేట విశాఖపట్నం 2-వద్ద కోస్తా బ్యాటరి వద్దుల్లోని యావత్ భూప్రదేశమూ.
ఆ: సముద్రప్రాంతం.
దక్షిణాన
దిర్జాంశరేఖ 83 18'24'' : అక్షరేఖ 17 42'03''
దక్షిణ ముఖంగా ఒక పాయింటుకు దిర్జాంశరేఖ 18'07'' : అక్షరేఖ 17 27'54'' వద్ద విశాఖపట్నం బ్యాటరీ నుండి గీయబడిన సరళరేఖచే ఆవరింపబడినట్టిది.
తూర్పున
దీర్జాంశరేఖ 83 18'07'' అక్షరేఖ 17 27'54'' తూర్పుముఖంగా ఒక పాయింటుకు దిర్జాంశరేఖ 83 30'18'' : అక్షరేఖ 17 34'04'' నుంచి గీయబడిన సరళరేఖచే ఆవరింపబడినట్టిది.
ఉత్తరాన
దీర్జాంశరేఖ 83 30'18'' అక్షరేఖ 17 34'04'' ఉత్తర ముఖంగా ఒక పాయింటుకు దీర్జాంశరేఖ 83 32'04'' అక్షరేఖ 17 46'54'' నుంచి గీయబడిన సరళరేఖచే ఆవరింపబడినట్టిది.
పశ్చిమాన
విశాఖపట్టణం బ్యాటరీలోని పడమట తరిమితిచే ఆవరింపబడినట్టిది.

కర్నూలుకు వెళ్లే ఉద్యోగులు

భత్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాదు, డిశంబరు 20: మదరాసులో జీవన వ్యయానికంటె కర్నూలులో జీవన వ్యయం తక్కువేమీ కాదు గనుక, మద్రాసు నుంచి కర్నూలుకు తరలివచ్చే ఆంధ్ర ప్రభుత్వోద్యోగులకు మద్రాసులో ఇచ్చినట్లే అన్నిరకాల "సిటీ అలవెన్సు" ఇవ్వవలసి వుంటుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో తమ అభిప్రాయం వెల్లడించారు. అయితే ఈ విషయమై యింకా లోతుపాతులు పరిశీలించలేదని చెప్పారు.

హైదరాబాదులోవారికి కూడా

కర్నూలు నుంచి తదితర పట్టణాల నుంచి హైదరాబాదుకు తరలివచ్చిన ఉద్యోగులు అద్దె ఎక్కువ చెల్లించవలసి వస్తున్నందున, బస్సులకు కూడా ఖర్చు పెట్టవలసి వస్తున్నందున వీరికి ఏ విధంగా సహాయపడాలనే అన్న విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందని కూడా వివరించారు. "సిటీ అలవెన్సు" యన్. జి. ఓ. లకు, నాన్ లోకల్ తరగతి సిబ్బందికి ఇస్తారా అని అడగగా ముద్రాసులో ఇచ్చేవారని, కర్నూలు రాగానే అది నిలిపివేశారని, అయితే మద్రాసులో జీవనవ్యయం ఎంతో హైదరాబాదులో కూడా అంతే ఎక్కువగా వున్నదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం

నెహ్రూకు ఆహ్వానం పంపలేదు

హైదరాబాదు, డిసెంబరు 20: కాంగ్రెసు ఎన్నికల ప్రచారానికి శ్రీ నెహ్రూను రప్పించే ఏర్పాటేమీ ఇంకా చెయ్యలేదని, ఇంతవరకు ఆయనకు ఆటువంటి ఆహ్వానం పంపలేదని శ్రీ సంజీవరెడ్డి నేడు చెప్పారు.

అయితే ఎన్నికల ప్రచారం జరుగుతుండగా ఎప్పుడో ఒకపారి ఆయన రావచ్చని చెప్పారు.

లాలాగూడా కార్మికుల సమ్మె విరమణ

హైదరాబాదు, డిశంబరు 19: లాలాగూడా లోకోషెడ్ కార్మికులు నేడు సమ్మెను విరమించారు. పనివారు ఇంజను భాగాలు దొంగలించారన్న అధికారుల ఆరోపణను జాతీయ రైల్వే కార్మిక సంఘం ఖండించింది. అయితే ఇటువంటివి అప్పుడప్పుడు జరుగుతున్నాయని, ఈ సమ్మె 10 రోజుల క్రితమే పనివారు స్వయంగా ఒకక్యాక్షిని పట్టుకుని అధికారులకు అప్పగించారని కార్మిక సంఘం ప్రకటనలో ఉదహరించారు.

హైదరాబాదులో జంతు ప్రదర్శనశాల

మరోచోటికిమార్చాలని ప్రభుత్వ యోచన

హైదరాబాదు, డిసెంబరు 19: ప్రస్తుతం నాంపల్లిలోఉన్న జంతు ప్రదర్శనశాలను మరోచోటకు మార్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోంది.

హుసేన్ సాగరికి సమీపంలోని విశాలమైనమైదానంలో ఈ ప్రదర్శనశాలను ఏర్పాటుచేస్తే దివ్యంగా ఉంటుందని పర్ అక్బర్ హైదరీకాలం నుంచీ హైదరాబాదు ప్రభుత్వం భావించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అదే ఉద్దేశ్యంతో ఉంది. కానీ ఆమైదానం యజమాని ప్రతిఫలంగా కోరుతున్న ధనం చాలాఅధికంగా ఉన్నందువల్ల మరోప్రదేశాన్ని చూడక తప్పటంలేదు. ప్రదర్శనశాలను ఏర్పాటు చెయ్యటానికి ప్రభుత్వం వెచ్చించదలుచుకున్న ధనంలో ఇందుమించు సగం ఆ యజమానే కావాలంటున్నాడు.

ఈమైదానంకాక అప్పుడే ప్రభుత్వ దృష్టిలో రెండుమూడు ఇతర ప్రదేశాలుకూడా ఉన్నాయి. వాటిలో ఒకటి నగరానికివెలుపల హుసేన్ సాగర్ నుంచి గండిపేటవెళ్ళే కాలువకు సమీపంగా ఉంటుంది.

ప్రదర్శనశాలను ప్రస్తుతం ఉన్న చోటనుంచి మార్చటానికి కారణం అక్కడి జంతువులకు సహజమైన వాతావరణం లేకపోవటమే. అంతేకాక కేంద్రప్రభుత్వం ద్వితీయ పంచవర్షప్రణాళికా కాలంలో దేశంలో ఉన్న పెద్ద ప్రదర్శనశాలలో రెండవదిగాఉండేటట్లు దీన్ని విస్తృతం చెయ్యాలని నిశ్చయించింది. ప్రస్తుతం ఉన్న వాటిలో ఢిల్లీలోని ప్రదర్శనశాల అన్నిటికంటే పెద్దది.

స్వామి అవినాశానంద నిర్యాణం

విశాఖపట్టణం, డిసెంబరు 17: స్థానిక రామకృష్ణాశ్రమ కార్యదర్శి స్వామి అవినాశానంద నిన్న ఉదయం నిర్యాణం చెందారు. వారి వయస్సు 69 సంవత్సరములు. స్వామి అవినాశానంద చాలకాలంగా మూత్రవ్యాధితో బాధపడుతున్నారు. (స్వ. వి.)

హిందీ ఉపాధ్యాయులు

ప్రచారసభకు శిక్షణ బాధ్యత?

హైదరాబాదు, డిశంబరు 18: హిందీ ఉపాధ్యాయుల శిక్షణ దక్షిణ భారత హిందీ ప్రచారసభకు అప్పగించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నేడు కేంద్ర హిందీ ప్రచార విద్యాలయాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు. ఈ విషయం చర్చించడానికి శ్రీ మోటూరు సత్యనారాయణకి త్వరలో వస్తారని చెప్పారు.

హిందీపరీక్షలు గాక ప్రజలు ఉత్సాహంతోను, శ్రద్ధతోను, హిందీని నేర్చుకునేట్లు చేయాలని కోరారు. హిందీ బోధనకు పాఠశాలల్లో పిరియడ్లు సంఖ్య హెచ్చించే విషయమై మాట్లాడుతూ ఒక జాతీయ సమస్యను తీసుకున్నప్పుడు జాగ్రత్తగా సాగాలని, ఒకటిన్నర శతాబ్దం గడిస్తేనే గాని ఇంగ్లీషు బాగా వ్యాప్తిలోకి రాలేకపోయిందని, కనుక ఇరవై సంవత్సరాల వ్యవధి అయినా లేకుండా హిందీ ప్రముఖస్థానం వహించాలంటే కష్టమనీ చెప్పారు. ఇందులో తప్పేమీ లేదన్నారు. ఏమయినా యీ విషయం విద్యాశాఖ ఆలోచిస్తోందన్నారు.

వివిధ జిల్లాలలో హిందీ విద్యాలయాలు ప్రారంభించాలని, హిందీ పరిజ్ఞానం సరిగాలేనందునే జేరోరాజకీయాలలో చెనుక వుండవలసి వస్తోందని అన్నారు. ఏ భాషపదాలు ఎక్కువ వున్నా, హిందీ సూక్ష్మంగా వుండాలని తెలిపారు.

హైదరాబాదు రాజ్య హిందీ ప్రచారసభ, దక్షిణభారత హిందీ ప్రచారసభ ఐక్యకృషి సాగించాలని ఉద్బోధించారు.

పాలకొండలో ఇళ్ల పన్ను హెచ్చింపు

ప్రజల నిరసన

పాలకొండ, డిసెంబరు 17: పాలకొండ పంచాయతీబోర్డు ఇండుపన్నులు తరగతివారీగా విధించక విశేషంగా హెచ్చించినందున నిరసన వెలిబుచ్చడానికి పట్టణంలోని పన్ను చెల్లింపుదార్లు 16 న శ్రీ సీతారామస్వామి ఆలయంవద్ద సమావేశమైనారు. పంచాయతీబోర్డు రెండు వాయిదాల పన్ను ఒకేసారి వసూలుచేయడానికి నోటీసులుకూడా ఇచ్చినది.

పన్ను చెల్లింపుదార్లు, సంఘంగా ఏర్పడి, కార్యనిర్వాహక వర్గానికి ఈ దిగువ సూచించిన వారిని ఎన్నుకున్నారు: శ్రీ కె. కొండలరావు-అధ్యక్షుడు శ్రీ ఎ. సత్యనారాయణ పట్నాయక్, శ్రీ పి. జగన్నాథస్వామి. సంయుక్త కార్యదర్శులు. మరి ఆరుగురు సభ్యులు. పంచాయతీబోర్డు ఇండ్లపన్నులు తగ్గించేటట్లు చేయడానికి, పట్టణం అభివృద్ధిపరచడానికి తగు కృషి చేయ కార్యనిర్వాహక వర్గానికి అధికారం ఇవ్వడమైనది.

మడకశిర అభివృద్ధికేంద్ర కార్యక్రమం

మడకశిర, డిసెంబరు 15: అభివృద్ధి కేంద్ర సంఘం రెవిన్యూ డివిజన్ ఆఫీసరు కె. సత్యనారాయణరావు అధ్యక్షతను సమావేశమై, కొన్ని రహదారుల నిర్మాణాన్ని, కొత్తబావుల నిర్మాణాన్ని ఆమోదించినది.

అభివృద్ధికేంద్ర నిధిలో లోగడ 4,000 రూపాయలు ఆరోగ్య కేంద్రానికి కేటాయించడమైనది. ఆ మొత్తాన్ని మడకశిరలోఉన్న ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ఖర్చుపెట్టాలని కేంద్ర సంఘం నిశ్చయించినది.

తగిన భీలేనందున నీరాసంఘాలు సక్రమంగా పనిచేయని కారణం చేత వాటిని యీ గ్రామానికి మార్చాలని సమావేశం తీర్మానించినది. (స్వ. వి.)

హిందూపురం లోక్ సహాయకసేన శిక్షణ

హిందూపురం, డిసెంబరు 10: శ్రీ శ్రీకాంతియ్య అధ్యక్షతన నెలరోజుల పాటు నిర్వహించిన లోక్ సహాయ సేన శిక్షణ శిబిరం నిన్న సమాప్తమైంది. 5 వందలమందికి దీనిలో శిక్షణ లభించింది.

శ్రీ కిట్టూరు సుబ్బారావు చివరివాడు శిక్షితులు ప్రదర్శించిన విన్యాసాలను తిలకించి వారు సమర్పించిన సైనికవందనం స్వీకరించారు. అనంతరం జరిగిన సభకు శ్రీ సుబ్బారావు అధ్యక్షతవహించారు. శ్రీ శ్రీకాంతియ్య సభికులను స్వాగతించి శిక్షణ శిబిరంలో శిక్షితులకు చేర్పిన వివిధ విషయాలను వివరించారు. రెండవ ప్రణాళికకు సంబంధించిన సర్వ విషయాలనూ శిక్షితులకు బోధించినందువల్ల అభివృద్ధి కార్యక్రమాలలో వారు తోడ్పడగలరని ఆయన ఆశించారు. సభాధ్యక్షుడు తమ ప్రసంగంలో శిక్షితులకు సైనిక శిక్షణకూడా ఇచ్చినందుకు శిబిర నిర్వాహకులను ప్రశంసించారు.

శిక్షణ పొందినవారిలో ఉత్తముడుగా నిర్ణయమైన శ్రీ హనుమంతప్పకూ, ఉత్తమ బృందంగా నిర్ణయమైన శ్రీ వరాపోబారావు బృందానికీ ప్రశంసాపత్రాలు బహూకరించారు.

శ్రీ శ్రీకాంతియ్య వందన సమర్పణం చేశారు.

రాష్ట్రవార్తలు

కుకునూరు

12 వ తేదిని సమాజ అభివృద్ధి శాఖాధికారులు సమావేశ విద్యాకేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పి. నరసింహారావు అధ్యక్షతవహించారు. శ్రీ ఎమ్. నరసింహారావు పలకలు పంచిపెట్టారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీవెంకటేశ్వరరావు విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల నిర్వహణకు శ్రీమతి బుర్రీ అంగీకరించారు.

కళ్యాణదుర్గం

అనంతపురం మండలం విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. ఎస్. రాఘవులుశెట్టి 14 వ తేదిని ఇక్కడ జూనియర్ రెడ్ క్రాస్ సభ్యుల (కాన్సిలర్ల) శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. 92 మంది ఈ శిబిరంలో శిక్షణ పొందుతున్నారు. ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభకు పంచాయతిబోర్డు అధ్యక్షులు శ్రీ కరణం విరూపాక్షప్ప అధ్యక్షతవహించారు. తాలూకా రెడ్ క్రాస్ సంఘ కార్యదర్శి శ్రీ జి. రామశర్మ, ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ సి. ఎమ్. త్రివేది పంపిన సందేశం చదివి వినిపించారు. శిబిర నిర్వహణాధికారి శ్రీ పద్మనాభన్ వందన సమర్పణ చేశారు.

నరసారావుపేట

విద్యార్థులకు సంస్కృతి భాషలో ఆసక్తి కలిగించే నిమిత్తం ఇటీవల వాణీ సంస్కృతి పాఠశాల పేరుతో ఒక పాఠశాల నెలకొల్పడమైనది. స్థానిక సంస్కృత పండితులు శ్రీ డి. శేషగిరిరావు విద్యార్థులకు ఉచితంగా సంస్కృతం బోధిస్తున్నారు. శ్రీ కొండయ్యగారి సత్రంలో ఈ పాఠశాల నెలకొల్పారు.

* * *

విద్యాబోధన స్థాయి పెంపొందించడానికి ఉపాధ్యాయుల ఆర్థిక తరతమ్యతి అభివృద్ధి పరచడానికి తగిన కృషి చేసే లక్ష్యంతో ఇటీవల స్థానిక పురపాలక ఉన్నత పాఠశాల అధ్యాపకులు ఒక సంఘం స్థాపించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. ఆంజనేయులు అధ్యక్షులుగాను, శ్రీ డి. శేషగిరిరావు కార్యదర్శిగాను ఎన్నిక అయినారు.

పత్తికొండ

అంబర్ చరఖా కేంద్రంవారు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చే సందర్భంలో 16 సాయంకాలం జరిగిన సభకు శ్రీ ఎస్. రామకుబ్బయ్య అధ్యక్షతవహించారు. అఖిల భారతీ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు గూడూరుశాఖ అధికారి శ్రీ వెంకటరాముడు పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంచిపెట్టారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ ఎ. గోపాలకృష్ణరావు, శ్రీ వి. నారాయణప్ప, పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ హెచ్. శ్రీరాములు మున్నగువారు చరఖాకేంద్రం కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. శ్రీ టి. వెంకటరామయ్య వందన సమర్పణ చేశారు.

మడకశిర

ఫిర్కా కేంద్రాలలో గ్రామ వైద్యాలయాలు స్థాపించాలన్న ప్రభుత్వ విధానానికి అనుగుణంగా అనంతపురం జిల్లాబోర్డు హేమావతి గ్రామంలో వైద్యాలయం స్థాపించడానికి నిశ్చయించినది. రోళ్లగ్రామ ప్రజల తీరపున పంచాయతిబోర్డు అధ్యక్షుడు శ్రీ కాళేగౌడ్ పరికరములకుగాను 500 రూపాయలు విరాళంగా సమర్పించారు. బాడుగ లేకుండా భవనం ఇవ్వడానికి కూడా వారు హామీ ఇచ్చారు.

వైరా

మధిర తాలూకా వెంగన్నపేట శివారు గూడూరు గ్రామంలో 15 వ తేదిని ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. వైరా కేంద్ర అభివృద్ధిశాఖాధికారి ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షతవహించారు. శ్రీ తొండపు అప్పయ్య పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ రాయల జానకిరామయ్య, శ్రీ మోటమర్రి కుమారస్వామి గుప్త, శ్రీ కాకాని రామకోటేశ్వరరావు, తదితరులు ప్రసంగించారు.

కన్నాపురం

గాంధి స్మారకనిధి ఆంధ్రశాఖ సంచాలక్ శ్రీ మోతే నారాయణరావు యీ గ్రామంలో శ్రీ ఎజెస్సీ సేవాసంఘానికి కుటీర పరిశ్రమల అభివృద్ధికి, ప్రకృతి వైద్య చికిత్సా పరికరాలకు 200 రూపాయలు విరాళంగాఇచ్చారు.

గుడివాడ

ఆంధ్ర వలంద సంస్థ ఆధ్వర్యాన ఇటీవల లలితా సినిమా మందిరంలో పారస్వతిపథి జరిగింది. డాక్టరు అడుసుమిల్లి నారాయణరావు, సభకు అధ్యక్షతవహించారు. ప్రధానవక్త శ్రీ రామానుజాచార్యులు గీతాపారాయణాన్ని వివరించారు. శ్రీయుతులు కోట వీరాంజనేయశర్మ, కాకాని వరసింహారావు, శ్రీరామానుజాచారి పాండిత్య ప్రతిభలను కొనియాడారు.

* * *

శ్రీ వేమూల కూర్మయ్య అధ్యక్షతను డాక్టరు అంబేద్కర్ స్మారక సభ జరిగింది. శ్రీయుతులు కె. సూర్యప్రకాశరావు, ఎం. రామారావు, ఎం. రాజేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

క్రీడారంగం

రాజమండ్రి బాడ్మింటన్ పోటీ

రాజమండ్రి, డిసెంబరు 19: రైజింగ్ స్టార్ క్లబ్ నిర్వహించిన బాడ్మింటన్ టూర్నమెంటు ఫైనల్‌లో (ఫైల్స్) కలపవర్తికుల జట్టు గెలుపొందినది.

గెలచినవారు: చుక్కా కృష్ణారెడి (కాపన్), డి. కృష్ణమూర్తి, జి. దక్షిణామూర్తి, వి. లక్ష్మీనారాయణ.

రన్నర్సు: వి. రామమూర్తి (కాపన్), డి. అమ్మిరాజు, డి. గంగాధరం, లంక లక్ష్మీనారాయణ, తెనాలి సుబ్రహ్మణ్యం. (ఆఖరి ఇద్దరు జాతీయ బాడ్మింటన్ ఛాంపియనషిప్ పోటీలలో ఆంధ్రతరపున పాలొనడానికి ఎన్నికైనవారు.) (స్వ. వి.)

వెంకటగిరి కప్ క్రికెట్ పోటీ

ఉత్తర మండలం గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 19: ఇక్కడ జరిగిన మూడురోజుల క్రికెట్ ఆటలో ఉత్తర మండలం 8 వికెట్ తేడాతో దక్షిణ మండలాన్ని ఓడించి, వెంకటగిరి కప్ గెలిచినది. మొదటి ఇన్నింగ్స్‌లో ఉత్తర మండలం తిరపున నాయుడ్న, గోపన్న, గోపాలరాజు బాగా ఆడారు. దక్షిణ మండలం రెండవ ఇన్నింగ్సులో రాజగోపాల్ 75 పరుగులు (నాట్ అవుట్) చేసి తనపక్షానికి ఓటమి సంభవించకుండా చూడడానికి ప్రయత్నించాడు. మొత్తంమీద ఆటలో ఏ ఆటగాడుకాని చెప్పుకోవ దగినన్ని పరుగులు చేయలేకపోవడం శోచనీయమైన విషయం. ఉత్తర మండలం బాలర్లు వజీర్ 6 వికెటు, జి. ఎస్. ఎన్. రాజు 7 వికెట్లు తీసుకొని తమ పక్షం గెలుపొందడానికి కారణమైనారు.

స్కోర్లు: దక్షిణ మండలం జట్టు-మొదటి యిన్నింగ్సు 132 పరుగులు. (ఆంజనేయులురెడ్డి, 12, ఎస్. మస్తాన్ రావు 21, రంగనాథం 0, వి. రాజగోపాల్ 16, ఎన్. పి. కుమార్ 12, కుమారరాజా 19, గోపాలకృష్ణయాచేంద్ర 19, గోపాల్ 0, డి. కుమార్ 7, వి. దక్షిణామూర్తి 8, వేద (నాట్ అవుట్) 8, ఎక్స్‌ట్రా 11. వజీర్ 31 పరుగులకు 4 వికెట్లు, భావన్న 18 పరుగులకు 1, జి. ఎస్. ఎన్. రాజు 34 పరుగులకు 3, వి. ఆర్. మూర్తి 31 పరుగులకు 2.)

ఉత్తరమండలం—మొదటి ఇన్నింగ్సు 204 పరుగులు. (నాయన్న 65, ఆర్. రంగనాథం 12, తిమ్మ 10, వి. ఆర్. మూర్తి 0, గోపన్న 33, జి.ఎస్. రాజు 6, నరేంద్రన్ 12, యు. ఎస్. వి. గోపాలరాజు 40, భావన్న (నాట్ అవుట్) 11, లక్ష్మణరావు 0, ఆర్.ఎ. ఎన్. మూర్తి 0, ఎక్స్‌ట్రా 15. ఎన్. పి. కుమార్ 46 పరుగులకు 2 వికెట్లు, వేద 31 పరుగులకు 2, కుమారరాజు 47 పరుగులకు 3, యాచేంద్ర 24 పరుగులకు 2, డి. కుమార్ 25 పరుగులకు 1.)

దక్షిణమండలం — రెండవ ఇన్నింగ్సు-154 పరుగులు (ఆంజనేయులు 20, మస్తాన్‌రావు 5, రంగనాథం 1, రాజగోపాల్ (నాట్ అవుట్) 75, ఎన్. పి.కుమార్ 0, కుమారరాజా 7, గోపాలకృష్ణయాచేంద్ర 5, గోపాల్ 3, కుమార్ 15, దక్షిణామూర్తి 1, ఎక్స్‌ట్రా 11, నరేంద్ర 48 పరుగులకు 2 వికెట్లు, భావన్న 2 పరుగులకు 1, జి.ఎస్. ఎన్. రాజు 47 పరుగులకు 4 వి. ఆర్. మూర్తి 25 పరుగులకు 2)

ఉత్తర మండలం- రెండవ ఇన్నింగ్సు 2 వికెట్లకు 98 పరుగులుచేసి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. (నాయన్న 2 పరుగులు, పి. రంగనాథం 3 తిమ్మ (నాట్ అవుట్) 29, గోపన్న (నాట్ అవుట్) 49. వేద 24 పరుగులకు 1 వికెట్, ఆంజనేయులు 23 పరుగులకు 1.)

పోట ముగిసిన తరువాత జరిగిన సభలో ఆంధ్రరాష్ట్ర క్రికెట్ సంఘ కార్యదర్

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ - కమ్యూనిటీ డెవలప్‌మెంటు-సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లుగా స్త్రీల నియామకము.

ఆంధ్ర ప్రదేశ్, ఆంధ్ర జిల్లాలలో సోషల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసు, మరియు కమ్యూనిటీ డెవలప్‌మెంటు శాఖలలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లుగా 29 మందిని (స్త్రీలను) నియమించుటకు గాను 1957 జనవరి 10 వ తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు ప్రస్తుతానికి తాత్కాలికము.

యోగ్యతలు : ఏ రికగ్నైజ్డ్ యూనివర్సిటీలో సైనూ బ్యాచులర్ డిగ్రీ పొందియుండవలెను లేదా ఇంటర్మీడియేటు పరీక్ష ప్యాసయియుండి కనీసం పాంక్షిక సేవలో 8 సం॥ల తుల్యమైన అనుభవము వుండవలెను.

వయస్సు : 1957 జనవరి 1 వ తేదీకి 21 సం॥లు పూర్తివయసు కల్గియుండవలెను. మరియు ఆ తేదీ నాటికి 45 సం॥ల వయస్సు నిండియుండరాదు.

జీతము: నెలకు రు.125-5-200వంతున మామూలు అలవెన్సులతో యివ్వబడును.

అభ్యర్థులు సెలెక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూకు హాజరగుటకు సిద్ధముగా వుండవలెను. ఇంటర్వ్యూ లేదీయు, స్థలమున్ను తరువాతి తెలుపబడును. ఈ ఇంటర్వ్యూకు హాజరగుటకు రాకపోకల ఖర్చులు యివ్వబడవు. దాఖలైన దరఖాస్తులు ప్రథమదృష్టి తినిఖీ చేయునప్పుడు అర్హులని తోచినవారికి ఇంటర్వ్యూకు పిలుపబడును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు రెండేల కాలము ప్రొబేషనింగు కోర్సు పొందవలసి యున్నది. ఆయా అభ్యర్థికి యివ్వబడు పనులు నిరవేర్పుటలో గల సామర్థ్యమునుబట్టి అభ్యర్థుల ఉద్యోగకాలము పొడిగించుట, ఆధారపడియుండును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు కనీసము మూడు సం॥ల కాలము ఉద్యోగములో నుండగలరని ప్రభుత్వమునకు ఒక బాండు వ్రాసి యివ్వవలెను.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరిలో నుండవలెను. అందులో అభ్యర్థి పూర్తి పేరు, ఆమె తండ్రి పేరు, ప్రస్తుతపు చిరునామా, ఇంటిఅడ్రసు, పుట్టిన తేదీ స్థలము, విద్యార్హతలు మరియు సాంఘిక సేవలో అనుభవమున్నచో వాటి వివరములు తెల్పవలెను. మరియు జరిగిన చివరి సంవత్సరములో అభ్యర్థి ఎక్కడ జూన్ 1 సంవత్సరముకన్న ఎక్కువ కాలమున్నచో ఆ అడ్రసు తెల్పవలెను. మరియు పనిచేసినచో వాటి వివరములు మరియు దరఖాస్తులలో వ్రాయవలెను. వయస్సు నూచించుటకు ఆటెస్టు కాబడిన సర్టిఫికేటును దరఖాస్తులో జతపరచి పంపవలెను.

ప్రభుత్వమువారి ఖజానాలో యే శాఖలో గాని లేక సేటుబ్యాంకులో గాని "L.I.A. Receipts on account of Community Development Projects-National Extension Service and Local Development Works-F. Community Development Projects b. Other receipts" అను హెడింగు క్రింద రు. 5/- రుసుము చెలించి పొందిన రశీదు దరఖాస్తువంట జతపరిచి పంపవలెను. షెడ్యూల్డు కులము, లేక షెడ్యూల్డు తెగ లేక వెనుకబడిన జాతులకు చెందిన అభ్యర్థులు ఆ విషయము దరఖాస్తులో స్పష్టముగా తెలుపవలెను. ఈ తెగలకు చెందిన అభ్యర్థులు యెట్టి ఫీజున్ను చెలించవక్కరలేదు. దరఖాస్తులు అసిస్టెంటు సెక్రటరీ ఆంధ్రప్రదేశ్, పానింగ్ అండ్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు హైదరాబాద్ వారికి పంపవలెను.

అటెస్టు చేయబడిన ముఖ్యమైన యోగ్యతాపత్రముల కాపీలు మాత్రమే దరఖాస్తుకు జతపరచి పంపవలెను.

సి. నరసింహం,
ప్రభుత్వ అడిషనల్ డెవలప్‌మెంటు కమిషనరు & సెక్రటరీ,

Zam-Buk
జామ్-బక్
పుండ్లను, వ్రణములను, విషగాయములను త్వరలో మాన్పును.

అమ్మాయి సుగుణములన్నిటితో గూడిన జామ్-బక్, వ్రచండంలోకల్లా అత్యుత్తమ ధర్మరోగ నివారిణి. జామ్-బక్ యొక్క కమన కారియైన అంటు విరోధక చర్య గాయమునుండి విషమును నిర్మూలించుటకు తగ్గించును మరియు రసికారుతను ఆపును.

జామ్-బక్ ఇతర చర్మ వ్యాధులన్నిటికిన్ని గాయములకు బాధ అద్భుత నివారిణి

ఈ క్రొవ్వు రీతిలో కంపెనీవారు గ్యారంటీ చేయుచున్నారు అన్ని మందులు పాత్రలందును దొరకును.

నాలుగు ఎజంట్లు. దాదా & కంపెనీ, కిర, హైపోప్రజాయక్ వీధి మద్రాసు-3.

ఉద్రేకాలు తగ్గించే ప్రయత్నం

భారతదేశానికి బ్రిటిష్ కార్మికపక్ష సభ్యుల వినతి

లండన్, డిశం 19: ప్రపంచంలో ఉద్రేకాలను ఉపశమింప జేయడానికి తగు ప్రయత్నాన్ని చేయగల తాహతు ఒక్క భారత ప్రధానికి మాత్రమే వున్నదని, అందుకు ఆయన పూనుకునేటట్లు చూడవలసిందిని బ్రిటిషు కార్మిక పక్షం తాలూకు ప్రతినిధులు ఆదివారం నేడు హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మిని కలుసుకొని, ఆమెను అర్థించారు.

ఈ కలుసుకున్న వారిలో శ్రీయుతులు వికార్ పేట్స్, ఎల్లిస్ స్మిత్, ఫారెస్ రాయబ్, జార్జి క్రడాక్, ఫ్రాంక్ ఆలాన్, రెజినాల్డ్ మాప్‌లు వున్నారు.

శ్రీమతి విజయలక్ష్మిని కలుసుకున్న అనంతరము, వీరిలో ఒకరు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ హంగరీలో రష్యా ప్రమేయాన్ని ఖండించని కారణంచేత శ్రీ నెహ్రూ ఈ విశిష్టమైన స్థానాన్ని అందుకోగల్గారు. హంగరీ సమస్య పరిష్కారం కావాలంటే ఆయన ద్వారానే కావాలి. ఇక్కడ బ్రిటన్‌లో గూడా ఆయన విధానాన్ని బలపరుస్తున్నవారు బహుమంది వున్నారు అన్నారు.

హంగరీలో సాగుతున్న దమనవిధికి వెరచి 21 వేలమంది అమెరికాలో నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాటి వారిలో ఒక పిల్లవాడు తన కొత్త పౌరస్వత్వాన్ని దూపే బిళ్ళను ధరించివుండటం అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ గమనిస్తున్నారు.

ఇజ్రేలు గాజాను వదలదు

ప్రధాని బెన్‌గూరియన్ ప్రకటన

యెరూసలెం, డిసెంబరు 19: గాజా ప్రాంతాన్ని ఏ సందర్భంలోగాని ఇజ్రేల్ ఈజిప్టుకు ఇవ్వదుఅని ఇజ్రేల్ ప్రధాని శ్రీ బెన్‌గూరియన్ తమ పార్లమెంటులో స్పష్టంగా ప్రకటించారు.

అయితే ఇజ్రేల్‌కు అండగావున్న రాజ్యాలలో ఒకటిఅయిన ఫ్రాన్సు ఈ విషయాన్ని గూర్చి ఇట్లాభావిస్తున్నది. ఇజ్రేల్‌కు, అరబ్ రాజ్యాలకు మధ్య అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేదాకా గాజా ఈ ఆక్రమణను మేము బలపరుస్తాము అని ఫ్రెంచి విదేశాంగ శాఖవారు నేడు ప్రకటించారు.

జీవిత భీమా సంస్థలకు పరిహారం

రొఖ్కుంటూపంలో చెల్లింపు

న్యూఢిల్లీ, డిశంబరు 20: ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న జీవిత భీమా సంస్థలకు, పరిహారాన్ని రొఖ్కుంటూపంలో చెలించుటం జరుగుతుందని రెవెన్యూ, పారిశ్రామికమంత్రి శ్రీ మణిలాల్ సి. షా లోక్ సభలో చెప్పారు.

ఇంతవరకు, 34 సంస్థలలో పరిహారం చెలింపుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించటం జరిగిందని శ్రీ కృష్ణాచార్య జోషీ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

ఎవరెస్ట్ శిఖరం ఎత్తు

ఢిల్లీ, డిశంబరు 20: ఎవరెస్ట్ శిఖరం ఎత్తు 29028 అడుగులని 1954 లో నిర్ణయించారు. భారతదేశంజరిపిన సర్వేలో ఈ ప్రమాణం పది అడుగుల భేదంలో సరియైనదనే తేలిందనీ లోక్ సభలో ఇర్బాబ్ సింగ్ ప్రశ్నకు సహజసంపదల శాఖామంత్రి శ్రీ మాలవీయా జవాబు చెప్పారు.

నేపాల్, చైనా ప్రభుత్వాలలో ఎవరి సహాయం లేకుండానే భారతదేశం తిరిగి సర్వే చేయించిందనీ, చైనా ప్రాంతంలోని ఆమ్నేమాచిన్ శిఖరం ఎత్తును భారతప్రభుత్వం కనుగొనదనీ ఆయన తెలిపారు. ఈ శిఖరం ఎత్తు విషయంలో అధికారసంఖ్య ఏమీ లేదు.

1857 శత వార్షికోత్సవం

రాధాకృష్ణ అధ్యక్షతను నిర్వహణ సంఘం

ఢిల్లీ, డిశంబరు 20: 1857 శతవార్షికోత్సవ నిర్వహణకు ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతను జాతీయోత్సవ నిర్వహణ సంఘాన్ని నెలకొల్పారని లోక్ సభలో శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ దాతార్ సమాధానం చెప్పారు.

ఈ నెల 30వ తేదీన జరిగే ప్రథమ సమావేశంలో ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివిధవిషయాలను ఈ సంఘం చర్చిస్తుంది. ఈ ఉత్సవ నిర్వహణకు తాత్కాలిక కార్యక్రమాన్ని ఇదివరలోనే రూపొందించారు.

ఈ సంఘంలో ప్రధాన మంత్రి, వివిధమంత్రులూ, పార్లమెంటుసభ్యులు, ఉద్యోగులు సభ్యులుగా వ్యవహరిస్తారు.

శ్రీ పేక్ చంద్ : ఈ సంఘంలో చరిత్రకారుడైనా ఎవరైనా ఉన్నారా? 'ప్రధానమంత్రి ఉన్నారుగా' అని అనేకమంది బిగ్గరగా అన్నారు.

ఈ సంఘంలో అన్ని తరగతుల వారికీ ప్రాతినిధ్యం ఉందని శ్రీ దాతార్ అన్నారు.

ద్విజాతి సిద్ధాంతం

కాశ్మీరు బుద్ధి చెప్పిందని పంత్ ప్రకటన

ఢిల్లీ, డిశం 20: ద్విజాతి సిద్ధాంతానికి కాశ్మీర్ ప్రజలు తగినబుద్ధి చెప్పారనీ, అక్కడి ప్రజలు జాతి, మత వివక్షత లేకుండా పౌర హక్కులకే ప్రాధాన్యం ఇచ్చారనీ, ఇది ప్రజాస్వామ్య పదానికి నిజమైన అర్థమనీ కాంగ్రెస్ పార్లమెంటరీ సంఘం కాశ్మీర్‌పై ఏర్పాటు చేసిన చర్చ సంఘాన్ని ప్రారంభిస్తూ దేశీయాంగ మంత్రి శ్రీ పంత్ ప్రకటించారు.

భారత, కాశ్మీర్ శేళలను విడదీయలేనివనీ, ఈ ఉభయదేశాలూ మరింతగా సన్నిహితంగా ఉండగలరనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో కొన్ని పరాలు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, పాకిస్తాన్ ప్రజలు భారత దేశానికి వ్యతిరేకులు కాదనీ, కాని అధికారంకోసం పాకులాడే వారు మాత్రం ప్రజలను కాశ్మీర్ సమస్యపై మభ్య పెడుతున్నారనీ ఆయన అన్నారు.

ఇనుము, ఉక్కు సంస్థకు 2 కోట్లు

ప్రపంచబ్యాంకు ఋణం మంజూరు

వాషింగ్టన్, డిశం 19: ప్రపంచ బ్యాంకు, భారత ఇనుము, ఉక్కు సంస్థలమధ్య జరిగిన ఒక ఒడంబడిక ప్రకారం, బ్యాంకు యీ సంస్థకు రెండుకోట్ల డాలర్లు ఋణాన్ని యిచ్చింది. ఈ ఒడంబడిక ప్రతిమీద శ్రీయుతులు బీరెన్ ముఖర్జీ, యూజిన్ బ్లాక్ సంతకాలు చేశారు.

బరన్‌పూర్ వద్దగల యినుము, ఉక్కు కర్మాగారాన్ని విస్తృతపరుస్తూ, దీన్ని ఆధునిక పద్ధతులలో అభివృద్ధి పరిచే నిమిత్తం యీ అప్పును వినియోగ పరుస్తారు.

పిడీరేటు సంవత్సరానికి అయిదు శాతం. ఈ మొత్తాన్ని భారతదేశం ఏడున్నర సంవత్సరాలలో తీర్చివేయాలి.

ఈ సంస్థకు ప్రపంచ బ్యాంకు ఋణం లభించటం యిది రెండోసారి.

నియోజక వర్గాల నిర్ణయం

లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిశంబరు 20: పార్లమెంటు, శాసనసభల నియోజకవర్గాలను నిర్ణయించే ఉత్తరువును పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్య నారాయణ్ సిన్హా లోక్ సభలో ప్రతిపాదించారు.

ఈ ఉత్తరువును ప్రకటించిన తేదీలగాయితు, ఎన్నికలు ఆరంభం అయ్యేవరకు, మధ్య మూడు మాసాల వ్యవధి ఉండాలన్న శ్రీ కౌశల్ సూచనను మంత్రి నిరాకరించారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 12 వరకు పోలింగు జరుగనున్నట్లు ఎన్నికల కమిషనర్ ప్రకటించారని శ్రీ సిన్హా అన్నారు.

మైసూరు సోషలిస్టు పార్టీ సమావేశం

బళ్లారి, డిసెంబరు 18: ఇక్కడ డిసెంబరు 22, 23 తేదీలలో జరుగనున్న మైసూరు ప్రదేశ్ సోషలిస్టు పార్టీ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ పి. విజయరామ గజపతి రాజు ప్రారంభోత్సవం జరుపుతారని రాష్ట్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. గోవిందరెడ్డి ప్రకటించారు. సమావేశంలో మొత్తం 300 మంది ప్రతినిధులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

రామ్ సంఘం రేపు బళ్లారిలో సమావేశం అవుతుంది. (స్వ. వి.)

సమితి సంఘాల ఎన్నికలు

ధర్మ కర్తృత్వ మండలిలో భారతదేశం గెలుపు

న్యూయార్క్, డిసెం 20: సమితిఆర్థిక సమాజిక సంఘంలో ఖాళీ అయిన 6 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. జెకోస్లోవేకియా; ఈక్వెడార్, నార్వే, పాకిస్తాన్, రష్యా, బ్రిటన్‌లు రాజీనామా ఇవ్వడం చేతి ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఎన్నికలలో తొలి ఓటింగులో మెక్సికో, పోలండు, రష్యా, ఫిన్లండు, బ్రిటన్‌లు ఎన్నిక అయినాయి. ఆరోస్థానం ఆసియా రాజ్యాలది. ఇందుకు పాకిస్తాన్, శ్రీలంకలు పోటీచేసాయి. మొదటి ఓటింగులో పాకిస్తాన్ 39 : శ్రీలంకకు 34 ఓటు వచ్చాయి. రెండో ఓటింగు బలగూడా ఇది తేలలేదు. మూడో ఓటింగులో పాకిస్తాన్ 44, శ్రీలంకకు 28 ఓటు వచ్చాయి. పాకిస్తాన్‌కు ఎన్నిక అవడానికి రావలసి 2/3 వంతుల ఓట్లు రాలేదు. 6 ఓటు తిప్కువ అయినాయి. ఇటు నాల్గోసారి, విదోసారి, ఆరోసారి గూడా ఓటింగు జరగవలసివచ్చింది. ఆరో ఓటింగులో పాకిస్తాన్‌కు 51 ఓటుపడి, ఎన్నికఅయింది. శ్రీలంకకు 24 ఓట్లు వచ్చాయి.

ధర్మకర్తృత్వ సంఘం

ఆ అనంతరం సమితి ధర్మకర్తృత్వ సంఘంలో ఖాళీఅయిన రెండుస్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ స్థానాలకు తిరిగి భారతదేశం, హైతీలే ఎన్నిక అయినాయి.

తర్వాత సభ వాయిదా పడింది. రేపు 9 గంటలకు తిరిగి కలుసుకుంటుంది. అప్పుడు భద్రతా సంఘం విస్తరణను గురించి చర్చిస్తుంది. ఈ చర్చ అయిన తర్వాత అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తుల ఎన్నికలో వచ్చిన ప్రతిష్టంబనాన్ని తేల్చడానికి పూనుకుంటుంది. ఈ న్యాయమూర్తి స్థానానికి ఛాంగ్ చైనా, జప్యాలు పోటీ చేస్తున్నాయి. రాత్రి 16 సార్లు ఓటింగు జరిగిందిగాని, ఆది ఎటు తేలలేదు.

(భద్రతామండలికి బెల్జియం, ఇరాక్, పెరూల స్థానే ఇరాక్, స్వీడన్ కొలంబియాలు ఎన్నికయినట్లు నిన్నే ప్రకటించాము—సంపాదకుడు.)

సినాయ్‌కి భారతసేన

సమితి సేనాని ఆలోచన

కెయిరో, డిశంబరు 20: సయిద్ రేవునుంచి దురాక్రమణదారులు పూర్తిగా వైతొలగిన అనంతరం అక్కడ వున్న భారత సైన్యాలను సినాయ్ ద్వీపకల్పానికి పంపాలని తాను ఆలోచిస్తున్నట్లు సమితి సేనాని జనరల్ బరన్స్ నేడు విల్లడి చేశారు. ప్రస్తుతం అక్కడ యుగోస్లావ్ సైన్యాలుమాత్రం వున్నాయి.

సయిద్ రేవు దగ్గరగూడా భారత సైన్యాలు మధ్యస్థ ప్రాంతంలో వున్నాయిగాని, ఇంకా నగరంలో ప్రవేశించలేదు. నగరంలో జేన్‌లు, బార్బీజియన్‌లు వున్నారు.

ఇక యిప్పుడు ఈ భారత సైన్యాలను సినాయ్ ఎడారిలోకి కదిపితే, వీరిని వేలదాడులమీదుగా పంపించేది, సూయజ్ కాలువ వంతెనలమీదుగా పంపేది, లేకపోతే గాలి గుమ్మటాల ద్వారా పంపేది ఇంకా తేలలేదు. సినాయ్‌లోంచి సయిద్ రేవుకు వచ్చే అన్నిదారులను ఇజ్రాలీవారు నాశనం చేశారు.

అమ్మకం పన్ను అప్పీళ్ల సంఘాధ్యక్షుడు

హైదరాబాదు, డిశంబరు 18: హైదరాబాదు అమ్మకం పన్ను అప్పీళ్ల విచారణ సంఘ అధ్యక్షుడుగా శ్రీ వి. సత్యనారాయణ, సభ్యులుగా శ్రీ పి. యస్. రెడ్డి, శ్రీ డి. రామదాసు, నియమితులైనారు. నవంబరు 1 నుంచి వీరు యీ ఉద్యోగాలలో వున్నట్లు భావిస్తారు.

ఎల్ జమీల్‌కు విముక్తి

దురాక్రమణదార్ల నిర్గమనం

నికోషియా, డిశంబరు 20: సయిద్ రేవులో ఎల్ జమీల్ విమానాశ్రయం నుంచి బ్రిటిష్ దురాక్రమణ దారి ఆఖరి విమానం కదిలి వెళ్లిపోయింది.

తిక్కిన నిమానాలన్నీ ఇవ్వాళ్ళ సాయంత్రమే కదిలిపోయినాయి. ఆ అనంతరం బ్రిటిష్ దురాక్రమణ సైన్యాధికారులు ఆ విమానాశ్రయాన్ని సమితి పరం చేసేశారు.

పట్టణం నాశనమైంది

ఆంగ్లో, ఫ్రెంచి దురాక్రమణదారుల దాడివల్ల ఈపట్టణం బాగా నాశం అయిపోయింది. ఆరువారాల క్రిందట కళకళ్లాడుతూ వున్న ఈ పట్టణం నేడు కళావిహీనమై ఆంగ్లో, ఫ్రెంచి దుర్మార్గులు దుర్మార్గానికి బలిఅయిపాడుపడి కన్పిస్తోంది. ఈ పట్టణంలో ఇప్పుడు 4 వంతుల భాగం సమితిసేన అధీనంలోకి వచ్చింది. సమితి సేనలు తిరిగి దానిని ఈజిప్టు అధీనం చేస్తున్నాయి. ప్రస్తుతం సయిద్ రేవు హార్బరు మాత్రం దురాక్రమణదారుల అధీనంలో వుంది. శనివారం నాటికి ఇక్కడినుంచి గూడా వీరుకదిలి పోతారని అనుకుంటున్నారు.

సమితి సేనలతో వచ్చిన విదేశీ విలేఖరులు ఇన్నిరోజులకు ఇవ్వాళ్లి ఈ నగరంలో ప్రవేశించగల్గారు. నగరంలో అరబ్బులపేటలన్నీ నాశనమై వీరికి కన్పించాయి. మరి ఇవి అతిగా జనాభాగల పేటలు. ఈ పేటల్లో దురాక్రమణదారుల బాంబులకు గురియై ప్రాణాలు కోల్పోయినవారి శవాలు ఇంకా పడిపోయిన ఇళ్ళలో అట్లానే పడివున్నాయి. ముసిలివాళ్లు, స్త్రీలు, పురుషులు, పూర్వం అవి తమఇటి గావుల్ను, అక్కడ నాశనమైపోయివున్న ప్రాంతాలదగ్గర కళ్ళవెంటనీళ్లు పెటుకుంటూ నిలబడివున్న సంఘటనలు చాలా ఈ విలేఖరులు చూడగల్గారు.

నగరంలో ఇతరభాగాలకు ఈచేటు అంతగా కల్గలేదుగాని, జీవితంమాత్రం సాఫీగా జరగడంలేదు. ఇళ్ళ తలుపులను ఎవ్వరూ తెరవడంలేదు. దుకాణాలు మూతిపడే వుంటున్నాయి. హోటళ్లకు ఎవరూ రావడంలేదు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇంకా పని చెయ్యడంలేదు. రోడ్లునిర్మానుష్యంగా వుంటున్నాయి.

సయిద్‌లో 2 వేల జనం హతం

సయిద్ రేవులో ఇప్పుడు 2 వేలకు పైగా సమితి సైన్యాలు వున్నాయి. ఈ సైన్యాలుమాత్రమే రోడ్లమీద కన్పిస్తున్నాయి.

సయిద్ రేవులో ఈజిప్టుకు ఎంత నష్టంకల్గింది ఇంకా తెలియడంలేదు. కాని ఈరేవు గవర్నరు (ఈజిప్షియన్) 2 వేలమంది అయినా ఈ దురాక్రమణ ఫలితంగా చనిపోయివుంటారని నిన్న విలేఖరులకు తెలియజేశారు.

ఆంగ్లో—ఫ్రెంచి దురాక్రమణదారుల ఉపసంహారం ప్రారంభమైన దగ్గరనుంచీ గోడలమీద శ్రీ నాసర్ బొమ్మలతో పోస్టర్లు కన్పిస్తూ వచ్చాయి. ఈ పోస్టర్లమీద "నాసర్‌కు జయం, ఈడెన్‌కు అపజయం" "అది ఈడెన్ నరకం, గుడ్ బై" "ఇంగ్లీషు మురికి కుక్కలు, పాండి" అంటూ వ్రాతలో వున్నాయి.

దురాక్రమణ కాలంలో ఆంగ్లో-ఫ్రెంచి దుర్మార్గులు ప్రజలఇళ్లను కొన్నిటిని లాక్కున్నారు. ఇప్పుడు ఈ పోయేప్పుడు తిరిగి వాటిని వాటిఖామందులకు అప్పగించి పోతున్నట్లు సమితి అధికారులు చెబుతున్నారు ఇళ్లయితే ఇస్తున్నారుగాని, ఇళ్లలో సామానులను ఎత్తుకు పోతున్నారు. ఇళ్లల్లోవున్న ఆసబాలను, కిరాణా సామగ్రులను గూడా ఈ ధూర్తులు ఎత్తుకుపోయారు.

సయ్యద్ రేవులో ప్రవేశించిన సమితి సైన్యాలలో భారతీయ సైన్యాలను ఈజిప్షియన్‌లు బ్రహ్మాండంగా మర్యాద చేస్తున్నారు. భారతీయ సైనికులపట్ల వారు చూపుతున్న ప్రేమ, గౌరవం అపారంగా వున్నాయి.

పశ్చిమాసియా నిరాయుధం

సమస్యల పరిష్కారానికి నెహ్రూసూచన

పాకిస్తాన్ గగ్గోలు

లండన్, డిశంబర్ 20 : పశ్చిమ ఆసియాను నిరాయుధం చేయడానికి పశ్చిమ రాజ్యాలు ఆమోదిస్తే, తాను రష్యా ఈరాజ్యాలకు ఆయుధాలను సరఫరా చేయవద్దని కోరగలనని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ మొన్న బ్రిటిషు ప్రధానిని కలుసుకున్నప్పుడు చెప్పినట్లు టోకియోలోవున్న పాకిస్తాన్ రాయబారి కార్యాలయం వార్తాపత్రంలో ఒక వార్త ప్రకటితం అయింది.

ఈ తన ప్రతిపాదనను గూర్చి ఆలోచించడానికి ఉన్నతిస్థాయి సమావేశం జరగాలని గూడా శ్రీ నెహ్రూ అన్నట్లు ఈ వార్తాపత్రంలో వుంది.

అయితే బ్రిటిషు ప్రధానికి పన్నిహితులయినవారు ఇటువంటి పథకాన్ని గురించి తమకువిమా తెలియదని అంటున్నారు. కాని ఈ వార్తాపత్రం శ్రీ నెహ్రూ ఈసూచనను తాను అమెరికా అధ్యక్షుడు ఐసన్‌హోవర్ ముందు గూడా వుంచుతానన్నారని వ్రాసింది. (అమెరికాలో పత్రికా విలేఖరుల గోష్ఠిలో పశ్చిమ ఆసియా సమస్యా పరిష్కారానికి భారతదేశం ఎటువంటి పథకాన్ని గూర్చి గాని ఆలోచించడం లేదని చెప్పారు.

అయితే ఈ పాకిస్తాన్ వార్తాపత్రంలో ఈ ప్రతిపాదనను గురించిన వాక్యాలు గాక, దానిమీద వ్యాఖ్యానం గూడా కొంత వుంది. "శ్రీ నెహ్రూ ఈ సూచన మహా ఉపద్రవకరమైంది. దీన్ని పూరికే ఆలోచిస్తామని అన్నా, బాగ్దాద్ సంధి రాజ్యాలు దెబ్బతింటాయి. పశ్చిమఆసియా అంతటా విపరీతమైన పరిణామాలు ఏర్పడతాయి. శ్రీ నెహ్రూ ఈ సూచనను బాగ్దాద్ సంధిని నిర్వీర్యం చెయ్యడంకోసం చేశాడు. అది నిర్వీర్యం కావాలన్నదే ఆయన కోరిక దీన్ని ఆమోదించిన పక్షంలో తీరుతుంది. ఈ సూచన ప్రకారం పాకిస్తాన్‌గాని, మరికొన్ని ముస్లిం రాజ్యాలుగాని ఆయుధాలను పొందడానికి అనర్హమైనవి అవుతాయి. అప్పుడు శ్రీ నెహ్రూ ప్రాభవం ఇంకా పెరుగుతుంది. ఇందువల్ల భారతదేశానికి వచ్చిన నష్టం ఏమీ లేదు. చెప్పా తర్వాతి సౌష్ఠవమైన సైన్యం ఆ రాజ్యానికి వుంది. అది ఈ సూచనను ఆమోదించిన తర్వాతి గూడా అట్లానే వుంటుంది.

సింగపూర్ స్వపరిపాలన

మార్చిలో రాజ్యాంగ నిర్ణయ సభ

లండన్, డిశంబరు 19 : సింగపూర్ రాజ్యాంగ నిర్ణయానికి, వచ్చే ఫిబ్రవరి మార్చి మాసాలో ఒక సమావేశం జరిపేందుకు బ్రిటిషు ప్రభుత్వంతో అంగీకారం కుదిరిందని సింగపూర్ ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ యూసాఫ్ చెప్పారు.

సింగపూర్‌లో పూర్తి స్వపరిపాలనకు శ్రీ లిమ్ కృషిచేస్తున్నారు. ఈ లండన్ సమావేశ కార్యక్రమాన్ని బ్రిటిషు వలస శాఖా మంత్రి శ్రీ ఆలన్ లెన్నాక్సుబాయిడ్‌తో చర్చించానని, యీ వారంలోనే యిది నిర్ణయం అవుతుందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

జపాన్ కొత్త ప్రధాని

టోక్యో, డిశంబర్ 20: వ్యాపార మంత్రి శ్రీ తాంజాన్ ఇషిబామ్‌ను జపాన్ నూతన ప్రధానమంత్రిగా పార్లమెంటు నియమించింది. ఇప్పటి వరకు యీ పదవిలో ఉన్న శ్రీ ఇచీరో హాటోయామా రాజీనామా సమర్పించిన సంగతి పాఠకులకు విదితమే.

అమెరికన్ నిర్బంధితులపై చాటు ఒప్పందం

వాషింగ్టన్, డిశంబరు 19: చీనాలో నిర్బంధంలో ఉన్న అమెరికన్ పైలాటులు 10 మందిలోనూ ఎనిమిది మందిని మాత్రమే విడుదల చేయించడానికీ, మిగతా ఇద్దరినీ ముందు ముందు లేదాలు కోసం అక్కడే ఉంచడానికీ శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీ నెహ్రూ రహస్య ఒప్పందం చేసుకున్నట్లు వచ్చిన వదంతులకు విరసన ప్రకటిస్తూ, అటువంటి చాటు ఒప్పందాలు చేసుకోరాదనీ, అందరినీ విడిచిపెట్టించాలనీ కాంగ్రెసు డెమొక్రటిక్ సభ్యుడు శ్రీ థామస్ డాడ్ ప్రకటించారు.

బ్రిటన్ దుష్ప్రవర్తన: సమితికి గ్రీస్ ఫిర్యాదు

న్యూయార్కు, డిశం 19: సైప్రస్‌లో బ్రిటన్ సర్వ అంతర్జాతీయ ధర్మాలను, మానవుల హక్కులను అన్నింటిని భంగపరిచి అతి దుష్టంగా వ్యవహరిస్తున్నదని గ్రీస్ నేడు సమితి కార్యదర్శికి ఒక ఫిర్యాదును పంపించింది.

ఈ ఫిర్యాదును సమర్థించుకోడానికి గాను కొవలసినంతి సాక్ష్యాన్ని గూడా ఈ దేశం ఈ కార్యదర్శికి అందజేసింది.

విశృంఖల వ్యాపారం ఉండదు

ఉత్పత్తిదార్ల సభలో మొరార్జీ ప్రకటన

బొంబాయి, డిశంబర్ 18 : ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ అదుపు ఆజ్ఞలులేని స్వేచ్ఛావ్యాపారానికి అవకాశం ఉండదనీ, దేశఖజానాభివృద్ధి క్రమబద్ధంగా, నిర్ణీతపద్ధతిలో కొనసాగుతుందనీ వాణిజ్యం, పరిశ్రమల మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

తమ గౌరవార్థం, భారతీ ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటు చేసిన సభ్యుల సభలో మాట్లాడుతూ శ్రీ మొరార్జీ యీ విధంగా అన్నారు: "అసలు స్వేచ్ఛా వ్యాపారం అనే పదమే దోషభూయిష్టమైనది. దీనికి ఎవరూ గూడా ఆటంకం కలిగించరాదనీ, యీ తరహా వ్యాపారంపై ఎలాంటి ఆదుపు అజమాయిషీ ఉండరాదనీ, యీ పదజాలానికి అర్థంతీసే పక్షంలో, అదిక్రమ విరుద్ధం, నిరుపయోగంగూడా.

సర్వత్రా, క్రమానుగతమైన అభివృద్ధిపై ద్వితీయ ప్రణాళిక విజయం ఆధారపడి ఉన్నది. ఈ విషయంలో ప్రభుత్వ రంగమని గానీ వ్యాపార రంగమని గానీ విభజితలేదు."

నేడే బ్రహ్మాండమైన విడుదల
ఆ సేతు హిమాచల పర్యంతము ప్రతి భారతీయుని హృదయంలో మెలగుఆర్యోక్తి
"శక్తికి మించినది భక్తి"
అని ఋజువు చేయు
త్రివేదివారి
"బజరంగబలి"
లేక
వీర ఆంజనేయ
నిరూపరాయ్ - మహిపాల్ - తివారి
21-12-56 నుండి ప్రారంభం
శ్యామల - రాజముండ్రి
25-12-56 నుండి మినర్వా - విజయనగరం
మరియు అన్ని ముఖ్య కేంద్రాలలో
ది భారత్ పిక్చర్స్, విజయవాడ-2

చూడనక్కర లేదు...
రుచిలోనే వ్యత్యాసము తెలుస్తుంది!
ఇది అన్ని విధముల క్రొత్తది!
కోలినోస్ సూపర్-వైట్
కరిక్రొత్త రుచి...పెప్పర్ మెంట్‌వలె
దళ్లనిది మరియు కమ్మనైనది!

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖ సం॥ మార్గశిర బ॥ పంచమి 1956 సం॥ డిశంబరు 22 శనివారం
శు॥ పంచమి 8-52 షష్ఠి రా 6-24 మఘ 19-20 వర్జ్యం 8-19 ల 9-47 కు. వర్జ్యం రా 2-49 ల 4-19 కు.
బ॥ సప్తమి డిశంబరు 23 ఆదివారం
అ॥ సప్తమి రా 4-26 పూర్వ 17-47 వర్జ్యం 24-41 ల రా 2-18 కు.

ఆంధ్రపత్రిక

ఒకరే యవని యొకరెందిక
వరవర ముప్రియము తన మనంబున కగు దా
వారుంబు నవిసేయకునికి
పరాయణము పరమదర్శ పథమంబెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖ సం॥ మార్గశిర బ॥ పంచమి
శనివారం

సమాజ వికాస కేంద్రాలు

సమాజవికాస కేంద్రాలను, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శాఖ సర్వాధికారంగల స్వతంత్ర ప్రభుత్వంగా వ్యవహరిస్తున్నట్లు కన్పిస్తుంది. ఈ కార్యక్రమాలకు వినియోగమవుతున్న ధనానికి తగిన ప్రతిఫలం లేదనే అభిప్రాయం సర్వత్రా వున్నది. శ్రీ బల్వంతరాయ్ మెహతా సంఘ నివేదికను పరిశీలిస్తే సమాజవికాస కేంద్ర నిర్వహణ శాఖ వ్యవహారాలు అంత తృప్తికరంగా లేవనే భావం కలుగుతున్నది. ఈ కార్యక్రమాల నిర్వహణలో కొన్ని జరుగరాని పనులు జరుగుచున్నట్లు కూడా స్పష్ట మౌతున్నది. ప్రభుత్వంనుంచి ఎక్కువ ధనాన్ని పొందడానికి 'దొంగ' లెక్కలను తయారు చేసినట్లు, ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వారి సంఖ్యను కృత్రిమంగా పెంచుతున్నట్లు, ప్రజల కాయ కష్టానికి మితిమించిన విలువను నిర్ణయిస్తున్నట్లు కొన్ని సందర్భాల్లో వెల్లడి అయినట్లు శ్రీ బల్వంతరాయ్ సంఘంవారు తెలియజేశారు. ఇలాంటి లోపాలున్నందువల్లనే ఈ కార్యక్రమం ప్రజలను తగినంతగా ఆకర్షింపలేక పోయినది. ఈ కార్యక్రమంపట్ల ప్రజలకు ఉత్సాహం కలుగలేదు. సమాజ వికాస కేంద్రాలు, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలు అందుకు సంబంధించిన అధికార బృందం ఒక ప్రత్యేక ప్రపంచంగా వుంటున్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో ఈ కార్యక్రమాలు సక్రమంగా, సంతృప్తికరంగా కొనసాగడానికి గవర్నరు శ్రీ త్రివేదీ రాష్ట్ర పరిపాలనను స్వీకరించినప్పుడు కొన్ని చర్యలు తీసుకున్నారు. అయిదు సంవత్సరాలమీద కొన్ని ప్రాంతాల్లో కొంతపని జరిగివుండవచ్చును. ఆపని తృప్తికరంగా ఉండనూ వచ్చు. కాని ఆ పనులు పూర్తి కావడానికి ఎంత డబ్బు ఖర్చు అయినదీ, ఎంతకాలం పట్టినదీ విచారించితే మాత్రం ఆశాభంగం, అసంతృప్తి కలుగకతప్పదు. ఎవరో కొందరికి, అధికసంఖ్యాకులుగానే వున్నా, అన్ని సౌకర్యాలూ అమరితే చాలుదనీ, దేశంలోని ప్రతి ఒక్కరికీ ఈ కనీసావసరాలను నిర్ణీత కాలంలో అమరేటట్లు చూడలేకపోతే సమాజ వికాస కార్యక్రమాలు విఫలమైనట్లేనని శ్రీబల్వంతరాయ్ మెహతా సంఘం అభిప్రాయపడినది. సమాజ వికాస కేంద్రాల నిర్వహణాధికారులకు ధనంతోనూ, కాలంతోనూ 'నిమిత్తం' వున్నట్లు కన్పించదు. పని ప్రారంభించడంతో తప్ప ఆ పని సకాలంలో సంతృప్తికరంగా పూర్తి అవుతున్నదా అనే విషయమై అధికారులు అంత శ్రద్ధ వహిస్తున్నట్లు కన్పించదు.

ఈ పరిస్థితులకు ప్రధాన కారణం ఈ కార్యక్రమాల నిర్వహణకు నియుక్తులైన అధికారుల మనస్తత్వమే. ఈ కార్యక్రమాలన్నీ సర్వసామాన్యమైన సౌకర్యాలుకూడా లేని గ్రామాల్లో అమలు జరగాలి. ప్రభుత్వోద్యోగుల దృష్టిలో ఈ గ్రామాలు వాసయోగ్యం గాదు. ఆ గ్రామాలంటే వీరికి సానుభూతి వుండదు. వీరి కార్యాలయాలు గ్రామాల్లో గాక జాతీయ విస్తరణ కార్యక్రమాలు అమలుజరుగు ప్రాంతాల్లోని పట్టణాల్లోవుండడం గమనింపవలసిన విషయం. అధికారులకు గ్రామాలంటే సానుభూతి లేనంతకాలం "ఉద్యోగధర్మం"గా ఈ కార్యక్రమాలను అమలు చేయగలరేగాని ఉత్సాహంతో ఈ కార్యక్రమాలను అమలు జరుపలేరు.

శ్రీ బల్వంతరాయ్ మెహతా సంఘం విమర్శలను గమనించి, వారు చేసిన సూచనలను అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నాము.

కరాచీలో చీనా ప్రధాని

20 వేలమంది స్వాగతం

పాక్ నాయకులకు నెహ్రూ సందేశం నివేదన

కరాచి, డిశంబరు 20: చీనాప్రధాని శ్రీ చౌఎన్ లై యీపాటుంతిం 8గంటలకు రంగూన్ నుంచి యిక్కడకు వచ్చారు. వీరు పాకిస్తాన్‌లో పదిరోజులు పర్యటిస్తారు.

శ్రీ చౌ విమానంనుంచి క్రిందికి దిగటంతోనే సుమారు 20 వేలమంది ప్రజలు "చీనా పాకిస్తాన్ జిందాబాద్" "చౌఎన్‌లై జిందాబాద్" అని నినాదాలుచేస్తూ జయజయ ధ్వనాలు చేశారు.

పాకిస్తాన్ ప్రధాని శ్రీ హెచ్ ఎస్. సురవర్దీ ఎదురువెళ్లి చీనా ప్రధాని శ్రీ చౌ, ఉపప్రధాని మార్షల్ హోలంగుకు స్వాగతం చెప్పారు. విమ్మట శ్రీ చౌ పాకిస్తాన్ సైన్యం సమర్పించిన గౌరవాభివందనాన్ని స్వీకరించారు.

తరువాత శ్రీ చౌఎన్‌లై, ఈవిధంగా ప్రసంగించారు: "శ్రీ సురవర్దీ చీనా పర్యటనకు ప్రతిగా యీపర్యాయం నేను యిక్కడకు రావటం తటస్థించింది. వివిధదేశాల అగ్రనాయకులు యితరత్రా స్వయంగా రాకపోకలు సాగించటంవల్ల బహుళప్రయోజనాలు సిద్ధిస్తాయని మరొకసారి ఋజువు అయింది. మీదేశానికివచ్చి, మీ ప్రజలతో పరిచయం కలుగజేసుకున్నందుకు చాలా ఆనందిస్తున్నాను. మన ఉభయ దేశాల ఉమ్మడి సమస్యలపై స్వేచ్ఛగా చర్చలు జరపటంమూలంగా చీనా పాకిస్తాన్ స్నేహసంబంధాలు పటిష్ఠం అవుతాయని విశ్వసిస్తున్నాను. తరతరాలుగా నిలకొనిఉన్న మన పవిత్ర్యానికి పాత్రుజ్యవాదుల దురాక్రమణ చర్యలు అడ్డుపడ్డాయి."

శ్రీ సురవర్దీ ఆరంభంలో చీనాప్రధానికి స్వాగతం చెబుతూ వీరి రాకకోసం పాకిస్తాన్ ప్రజలు, విరీక్షిస్తున్నారనీ శ్రీ చౌ రాకవల్ల ఉభయదేశాల సంబంధాలు దృఢతరం అవుతాయనీ చెప్పారు.

ఈ ప్రసంగాలు ముగిసిన తరవాత శ్రీ చౌ, ప్రజాసమూహంలో కలివిడిగా సంచరించారు. బడిపిల్లలు పాకిస్తాన్, చైనా పతాకాలతో "ప్రపంచశాంతి వర్ధిల్లాలి," "చైనా పాకిస్తాన్ సఖ్యం వర్ధిల్లాలి" అని నినాదాలుచేస్తూ చైనా, ప్రధానికి తమ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ చౌ ఎన్ లై పాకిస్తాన్ అధ్యక్షుని భవనంలో బాలుగురోజులుండి యీనెల 24 న పెషావర్ వెళ్తారు.

తమద్వారా శ్రీ నెహ్రూ పాకిస్తాన్‌కు పంపిన శుభాకాంక్షలను, శ్రీ చౌ అందజేశారు.

దేశాల మధ్య సామరస్యం

భారత అమెరికాల కృషి

నెహ్రూ, ఐసెన్‌హోవర్ల సంయుక్త ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 20: అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, ప్రధాని నెహ్రూ తమ చర్చల ఫలితంగా, ఉభయులూ పరస్పర పరిపాలనావిధానాలను మరింత విశేషంగా బోధపరుచుకోగలిగారనీ, ఇది అంతర్జాతీయ వ్యవహారాలలో శాంతినీ మైత్రినీ సాధించడంలో ఈ రెండు రాజ్యాల నిత్యకృషికి దోహదం కాగలదనీ సంయుక్త ప్రకటన చేశారు.

నాలుగు రోజుల వాషింగ్టన్ సందర్శనంవల్ల అమెరికా భారతదేశాల మధ్య దృఢతర మైత్రి, సన్నిహిత సంబంధాలు ఏర్పడగలవని ప్రధాని శ్రీ నెహ్రూ న్యూయార్కు బయలుదేరి వెళ్ళేముందు ఇక్కడ విమానాశ్రయంలో అన్నారు.

నెహ్రూ ఐసెన్‌హోవర్‌ల సంయుక్త ప్రకటనను అమెరికా అధ్యక్ష కార్యాలయం విడుదల చేసింది.

సంయుక్త ప్రకటన ఇలా వుంది:

"ప్రస్తుత ప్రపంచ సమస్యలను చర్చించడానికి ప్రధాని శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ వ్యక్తిగతంగా కలుసుకోవాలని చాలకాలంగా కాంక్షిస్తూ ఉన్నవే.

"వాషింగ్టన్‌లో మూడులోజులూ, అధ్యక్షుని గెట్టిస్బర్గ్ వ్యవసాయ క్షేత్రంలో ఒకరోజూ, స్వేచ్ఛగా లాంఛనాడంబరాలు లేని, ప్రశాంత వాతావరణంలో, ఉభయరాజ్యాలకూ ఆసక్తికల అనేక సమస్యలను, హృదయాలు విప్పి సమగ్రంగా చర్చించుకోడానికి ఇద్దరికీ అవకాశం లభించింది.

"అత్యుత్కృష్టమైన స్వతంత్ర ప్రజాస్వామ్య ఆదర్శాలకు కట్టుబడి ఉన్నందువల్ల, లక్ష్య సామ్యఫలితంగా గాఢమైత్రి బంధాలుకల అమెరికా భారతదేశాలు రెండింటిమధ్యా, భావసామరస్యం అతి విస్తృతం అని ఈ చర్చలవల్ల ధ్రువపడింది.

"మానవుని శ్రేయోన్నత్యం, వ్యక్తిగత వికాస అవసరాలు ఆధారంగా భారత అమెరికా ప్రభుత్వాల పరిపాలనా విధానాలూ రాజ్యాంగనీతి రూపొందినవి.

"ఈ చర్చలలో ప్రధాని, అధ్యక్షుడు పరస్పర రాజ్యాంగనీతి విధానాలను మరింత విశేషంగా బోధపరుచుకున్నందువల్ల, అది ఐక్యరాజ్యసమితి ఆదర్శాలకు అనుగుణంగా దేశాలమధ్య మైత్రి, శాంతి విహిత విధానాలను పెంపొందించడానికి అమెరికా భారతదేశాలు రెండూ చేస్తున్న నిత్యకృషికి దోహదం కాగలదని, ఇద్దరికీ నమ్మకం కుదిరింది."

అధ్యక్షుడూ ప్రధానీ భారతిరాయ్ బారకార్యాలయంలో తమ చర్చలు ముగించినట్లు సంయుక్త ప్రకటన అందచేసిన అధ్యక్ష కార్యాలయాధికారి శ్రీ మర్రే స్నైడర్ చెప్పారు.

చర్చలవల్ల మైత్రి

దృఢతరమయింది

ప్రధాని శ్రీ నెహ్రూ తమ పాలుగురోజుల వాషింగ్టన్ సందర్శనంవల్లా అమెరికా భారతదేశాల మధ్య దృఢతర మైత్రిబంధాలు, పరస్పర సహానుభూతీ పెంపొందగలవని, ప్రధాని శ్రీ నెహ్రూ ఇవాళ అధ్యక్షుని ప్రత్యేక విమానంలో న్యూయార్కు వెడుతూ వాషింగ్టన్ విమానాశ్రయంలో అన్నారు.

"నేనిక్కడికి వచ్చినది పాలుగురోజుల కీర్తిమే అంటే నమ్మకం కలగడంలేదు. యీ పాలుగు రోజుల్లో ఏమేమో ఎంతెంతో జరిగింది; ఎంతమందినో కలుసుకున్నాను; ఎంతో చేశాను. అన్నిటికీమించి ఇక్కడ వారు కనపడిన ఇంత అపారమైత్రి ఆదరాలకు నా మనస్సు కృతజ్ఞతతో నిండిపోతున్నది" అని శ్రీ నెహ్రూ అన్నారు.

ముఖ్యంగా తమతో సుదీర్ఘ చర్చలు సాగించిన అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు శ్రీ నెహ్రూ కృతజ్ఞత ప్రకటించారు. శ్రీ డలెస్ మొదలైన ఇతర అధికారులకు కూడా శ్రీ నెహ్రూ తమ కృతజ్ఞత తెలిపారు.

వాషింగ్టన్‌లో వీడ్కోలు ఇవ్వడానికి వచ్చిన విదేశాంగ ఉపకార్యదర్శి శ్రీ హార్బర్ హూవర్ వీడ్కోలు సందేశానికి జవాబిస్తూ, శ్రీ నెహ్రూ మానవిక అనుబంధాలు ఇతర అనుబంధాలన్నింటికంటె దృఢమైనవని అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ హూవర్ కాక, శ్రీ కాంట్రీ, శ్రీ ఎర్ల్ వర్ బంకర్, భారతిరాయబారి శ్రీ మెహతా మొదలైనవారు శ్రీ నెహ్రూకు వీడ్కోలు ఇచ్చారు.

అమెరికా విధాన పునస్సమీక్ష

పశ్చిమాసియాపై ఇక ఢిల్లీలో సమాలోచన

వాషింగ్టన్, డిశంబరు 20: శ్రీ నెహ్రూతో సమాలోచనలు పూర్తి కాగానే, వారింక గంటలో వాషింగ్టన్‌నుంచి న్యూయార్కు నగరానికి బయలుదేరతారనగా, శ్రీ ఐసెన్‌హోవర్ తమ మంత్రిమండలినీ, సైనికవైమానికాధిగారశాఖల ప్రధాన అధికారులనూ సమావేశపరిచి, శ్రీ నెహ్రూతో జరిపిన చర్చల దృష్ట్యా అమెరికా పరిపాలనా విధానాలను చర్చించారు.

విదేశ మంత్రి శ్రీ డలెస్‌ను ప్రత్యేకం పిలిచి వారితో సంప్రదించాడు.

ఈ చర్చల అంశాలు వాషింగ్టన్ అధికార వర్గాలు జీర్ణించుకుని, వీని ఫలితాలు తెలియరావడానికి కొంత వ్యవధి పట్టవచ్చు.

ఢిల్లీతో వాషింగ్టన్ సన్నిహిత మౌతుంది

నెహ్రూ ఐసెన్‌హోవర్‌ల చర్చల వల్ల ఈ క్రింది ఫలితాలు ముఖ్యంగా కనపడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

1. లండన్ పారిస్‌లతో మాదిరే ఇంకనూ మీదట ఢిల్లీతో పశ్చిమాసియా సమస్యలపై వాషింగ్టన్ సన్నిహితంగా సంప్రదింపులు సాగిస్తుంది.

2. ఇకనుంచి అమెరికా విదేశాంగ నీతిలో పట్టుదలలుమాని మార్పులకు అనుకూలంగా ఉంటుంది.

3. ఏరాజ్యవర్గంతోనూ చేరని భారత విదేశాంగ నీతికి విరిగిపోయిన అమెరికన్ ప్రజల ఆదరాభిమానాలను శ్రీ నెహ్రూ టెలివిజన్ గోష్ఠి ద్వారా గెల్చుకొన్నారు.

4. నిరాయుధీకరణ సమస్యపై నెహ్రూ ఐసెన్‌హోవర్‌లో దాదాపు పూర్తి ఒప్పందానికి వచ్చినట్లు తెలియవస్తోంది.

"నెహ్రూ అమెరికా సందర్శనం ఫలించినందువల్ల, ఇంక ఇక్కడికి యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో రావడానికి అవకాశాలు బలపడ్డాయి.

చీనాపట్ల అమెరికా వైఖరి

సమితిలో చీనా సభ్యత్వం, సైనిక కూటాల విషయంలో అమెరికా రవంతైనా వైఖరి మార్చుకోడానికి ఒప్పుకోకపోడం కొంత నెహ్రూకు అభిప్రాయభంగం కలిగించి ఉండవచ్చు. కాని అమెరికా విదేశాంగ కార్యాలయ శ్రీ వాల్టర్ రాబర్ట్‌సన్ సమితి అమెరికా ప్రతినిధి వర్గంలో సెనేటర్ విలియం నోలండ్ ఉన్నంతవరకూ చీనాపట్ల అమెరికా వైఖరి మారదని ముందే శ్రీ నెహ్రూకు తెలిసిఉండాలి.

అంతర్జాతీయ వ్యవహారాలలో కొన్ని విషయాలలో నెహ్రూ కాని ఐసెన్‌హోవర్ కాని వైఖరి మార్చుకోడానికి ఇష్టపడనిమాట నిజమే. కాని ఇచేమంత బాధించే విషయంగా అటు అమెరికా ఇటు భారతదేశం అధికారు లెవరికీ అనిపించడంలేదు. పోగా అమెరికా ఆసియాలమధ్య సహకారం పెంపొందుతుందని అందరూ ఆశిస్తున్నారు. "వ్యక్తిగత రాయబార విధానం లో" ఇది అపూర్వం అని వీరంటున్నారు.

భారతదేశంలో తృప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 20: నెహ్రూ ఐసెన్‌హోవర్‌ల సంయుక్త ప్రకటనపై ప్రజాసోషలిస్టు నాయకులు ఆచార్య కృపలానీ సంతృప్తి వెలిబుచ్చారు.

ప్రపంచ శాంతికోసం శక్తికొద్దనక లేకుండా కృషిచేస్తున్న భారతదేశంతో సహకరించడానికి అమెరికా నిజంగానే ఒప్పుకున్నటయితే, అందరూ సంతోషిస్తారు అని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఏ. కె. గోపాలన్ అన్నారు.

పత్రికాగోష్ఠి అద్భుతం!

బ్రిటిష్ పత్రిక ప్రశంస

లండన్, డిసెంబరు 20: వాషింగ్టన్‌లో నెహ్రూ పత్రికా సమావేశంలో నెహ్రూదే గొప్పవిజయం అని "మాంచెస్టర్ గార్డియన్" ప్రశంసించింది.

అంటే విలేఖరులకుగాని ఏకేళానికి కాని ఏమాత్రం నొప్పికలగకుండా, అడిగినదానికి తిన్నగా సమాధానం చెప్పకుండా తిప్పించుకోడంలో నెహ్రూ అద్భుతమైన ప్రజ్ఞ చూపించారని ఈ పత్రిక వ్రాసింది. ఒక్క విలేఖరికీ నెహ్రూ జవాబులకు తృప్తి కలగలేదు.

ముఖ్యంగా హంగరీకి కమ్యూనిజంకీ సంబంధించిన సమస్యల పై ప్రశ్నలకు నెహ్రూ రుజువుగా సమాధానం చెప్పకుండా, స్వాతంత్ర్యం పట్ల తమకున్న విశ్వాసబలిమిని ప్రకటించకుండా, నిశితమైన మధ్యవర్తిల అతినైపుణ్యంతో తప్పించుకొంటూ అసలు జవాబు లివ్వకుండా చెప్పారు. రుజువైన జవాబులిచ్చి ఉంటే వారిపట్ల అమెరికనకు దృఢవిశ్వాసం స్థిరపడి ఉండేదని ఈ పత్రిక వ్రాసింది.

మిత్రపక్షానికి చెందిన చర్చిల్ మాదిరిగా కాక, ఏ పక్షానికీ చెందని వేదాంత మితరాజకీయ వేత్తగా శ్రీ నెహ్రూ వ్యవహరించారట.

నెహ్రూ యాత్రకు పూర్ణ విజయం

సమితిలో అభిప్రాయం

కాశ్మీరు సమస్య ఐక్కు బోడపడి ఉంటుంది

న్యూయార్కు, డిశంబరు20: నెహ్రూ అమెరికా సందర్శనం సంపూర్ణ విజయం సాధించిందని ఐక్యరాజ్య సమితి వర్గాలలో యావన్మందీ అంటున్నమాట.

రాయబారులద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు సాధింపలేనిదానిని, నెహ్రూ ఐసెన్‌హోవర్‌ల భావ సామరస్యం సాధించింది అంటున్నారు. నిజానికి కావలసిందికూడా ఈ ఇద్దరు మహత్తర వ్యక్తుల సన్నిహితమైత్రే.

ప్రపంచ సమస్యలపై ఏకాభిప్రాయాలు కుదరడం ఒకటేకాదు; కాశ్మీరుపై భారతపాకిస్తాన్ వివాదం అమెరికాకు మరింత చక్కగా బోధపడి ఉంటుందనుకుంటున్నారు.

జనవరిలో భద్రతామండలిలో ఈ సమస్య చర్చకు వచ్చినప్పుడు అమెరికా ఎలా వ్యవహరిస్తుందో గమనించాలని అనేకులు ఉత్కంఠతో ఉన్నారు.

భారతీయ వర్గాల తృప్తి

నెహ్రూ ఐసెన్‌హోవర్ చర్చల ఫలితానికి భారతీయవర్గాలవారు చాలా ఆనందిస్తున్నారు. అనుకున్నంతకంటె ఫలితాలు మేలుగా ఉన్నాయని వీరంటున్నారు.

గెటిస్బర్గ్‌లో ఏ అధికారులూ అధికార నిర్బంధాలూ లేనిచోట ఏకాంతంగా చర్చలు జరపాలని ఎవరు సూచించారో తెలియదు. అది నెహ్రూ స్వయంగా సూచించారని కొందరంటున్నారు. ఏమైనా ఆ పద్ధతి మాత్రం చక్కగా పని చేసింది.

కిందటిసారి అంటే 1949 లో నెహ్రూ వచ్చినప్పటికంటె, ఇప్పటి చర్చలవల్ల రెండు ప్రభుత్వాల మధ్య అధిక పామరస్యం కుదిరిందని న్యూయార్క్ టైమ్స్ విలేఖరి శ్రీ జేమ్స్ రెస్టన్ వ్రాశారు.

పశ్చిమాసియా తూర్పు యూరప్ సమస్యల సందర్భంలో ప్రత్యేకం ఒప్పందాలేవీ చేసుకోలేదనీ, అయితే వాయకలిదిరి మధ్య సాన్నిహిత్యం బాగా కుదిరిందని శ్రీ రెస్టన్ వ్రాశారు.

మరోయుద్ధం నివారణ

నెహ్రూ ఐసెన్‌హోవర్‌ల అనుకోవంతిగా ప్రపంచసమస్యలపై ఏకాభిప్రాయం కుదిరిందని అమెరికన్ అధికారులు అంటున్నారు. మరోప్రపంచ యుద్ధం సంభవించకుండా నివారిందడానికి యిద్దరిమధ్యా పామరస్యం ఎంతో తోడ్పడగలదని వీరి నమ్మకం.

ప్రపంచంలో కల్లి పెద్దవైన ఈ రెండు ప్రజాస్వామ్య రాజ్యాలమధ్య సహకారం ప్రపంచానికి ఎంతో ముఖ్యమైనా, ఎంతచెప్పినా చాలదు.

నిరాయుధీకరణపై ఒప్పందం?

అన్ని సమస్యలలోకీ నిరాయుధీకరణ సమస్యపై నెహ్రూ ఐసెన్‌హోవర్‌లకు దాదాపు చాలవరకు ఒప్పందం కుదిరిందని అధికారులు అంటున్నారు.

రష్యాప్రధాని ఇటీవల తూర్పుమధ్యపై పంపిన ప్రతిపాదనలకు ఇచ్చే జవాబునుగురించి శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీ నెహ్రూతో సంప్రదించారట.

ఆయుధాల తగ్గింపు సమస్య

మళ్లీ చర్చలకు అమెరికా సూచన

న్యూయార్కు, డిశంబరు 20: ఆయుధాల తగ్గింపు విషయంలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగతీయడానికి సమితి నిరాయుధీకరణ ఉపసంఘం తిరిగి సమావేశమై చర్చలు ప్రారంభించడం మంచిదని అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జి నేడు విజ్ఞప్తిచేశారు. ఈ సమాలోచనలు మార్చిలో ప్రారంభించకావడం తగునుఅన్నారు.

ఈ విజ్ఞప్తిచేస్తూ రష్యా ఇప్పుడు ఆయుధాల తగ్గింపు వ్యవహారంలో కొంత మెతన వైఖరిని అవలంబిస్తున్నదని, అమెరికా అధ్యక్షుని ఆకాశ సమీక్షణ పథకాన్నిగురించి ఆలోచించడానికి సిద్ధంగా వున్నట్లు కన్పిస్తున్నదని, అందువల్ల ఒప్పందం కుదిరే సావకాశం పూర్వంకన్నా ఇప్పుడు అధికంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

టైమ్స్, డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికలు అది సంగ్రహంగా మాత్రమే ఈ సమావేశ సమాచారాన్ని ప్రచురించాయి.

రష్యాలో మార్పులకు నెహ్రూ హర్షించినట్లు తీర్థిక ఇచ్చి ఆ విషయంతో మొదలు పెట్టి కమ్యూనిస్టు దినపత్రిక డెయిలీ వర్కర్ ప్రచురించింది.

ఏ పత్రికా సంపాదకీయ వ్యాఖ్యా చెయ్యలేదు.

సయిద్ పాలన ఈజిప్ట్ కైవసం

ఐదు అరు రోజుల్లో

ఢిల్లీ, డిశంబరు 20: సయిద్ రేవు పరిపాలనను 5, 6 రోజులలో సమితి సైన్యం తిరిగి ఈజిప్టు అధికారులకు అప్పగిస్తుందని పశ్చిమఆసియా వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఇవ్వాళ్లే ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణదారులు ఎల్ జమీల్ విమానాశ్రయాన్ని సమితిసేనలపరం చేశారు. సయిద్ రేవులోని ఈ దురాక్రమణదారుల ప్రధాన కార్యాలయంగూడా సమితిపరం అయింది. ఈ దురాక్రమణదారుల సేవాని జనరల్ స్టాక్‌వెల్ సయిద్ రేవు హార్బరులో ఒక బ్రిటిష్ నౌకలో తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. దీనితో ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణ నాటకంలో చివరి తెర జారినట్లయింది.

సమితిసేనాని మేజర్ జనరల్ ఇ. ఎల్. ఎం. బరన్స్ నేడు కెయిరోనుంచి సయిద్ రేవుకు వచ్చారు. బ్రిటిష్ సాల్వేజి నౌకల అధినేతతో మాట్లాడారు. ఇక్కడనుంచి ఈయన తిరిగి కెయిరోకు పోతాడని, సూయజ్ కాలువను బాగుచేయడాన్ని గురించి ఈజిప్టు అధికారులతో చర్చిస్తాడని తెలుస్తున్నది.

ఇక బ్రిటిష్ సాల్వేజి నౌకలలో పని చేసే వారందరు సయిద్ రేవులో వుండిపోవడానికి అంగీకరించారు. వీరు మొత్తం 1100 మంది దాకా వున్నారు. వీరిలో 450 మంది బ్రిటిష్ నౌకాదళం తాలూకు మనుష్యులు. సమితిసేనల రక్షణలో వీరు పనిచేస్తారు. ఇటా వీరు పని చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వంగూడా అంగీకరిస్తున్నది. పని అయిపోగానే బ్రిటిష్ సాల్వేజినౌకలతో పాటే వీరు గూడా వచ్చి చేయవచ్చునని, ఇట్లు వీరిని వాడటానికి అభ్యంతరం ఏమీవుండదనే తాను భావిస్తున్నానని బ్రిటిష్ నౌకా బలాధ్యక్షుడు లార్డ్ హెయిన్‌హం లండన్‌లో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నాడు.

సయిద్ రేవు పర్యకరపరిహారంగా మార్చడానికి స్వతంత్రి రేవుపట్టణాన్ని చెయ్యడానికి ఈజిప్టు ప్రభుత్వం నిశ్చయించుకుంది.

ఖైదీలకు ప్రవాసం

ఫ్రెంచివారి చర్య

కెయిరో, డిశంబరు 20: ఈజిప్టుపై దురాక్రమణలో యుద్ధఖైదీలనుగా పట్టుకున్న ఈజిప్టువారిని ఫ్రెంచి వారు ఎక్కడికో ప్రవాసం పంపుతున్నట్లు, అందువల్ల యుద్ధఖైదీల వ్యవహారం తేలక మొండిపడుతున్నట్లు ఈజిప్టు అధికారులు చెబుతున్నారు.

ఇదివరకు జరిగిన మాటలనుబట్టి ఇవ్వాళ ఉదయం ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణదారులు తమదగ్గర వున్న ఈజిప్టు ఖైదీలను ఈజిప్టుకు, ఈజిప్టు తనవగధరవున్న ఆంగ్లో-ఫ్రెంచి ఖైదీలను ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణదారులకు అప్పగించవలసి వుంది. అయితే ఈలోగా ఈజిప్టువారికి ఈ వార్తలు తెలిసాయి. డిశంబరు 17 న ఫ్రెంచి దురాక్రమణదారులు 150 మంది ఈజిప్షియన్ యుద్ధఖైదీలను సైప్రెస్‌కో, మరెద్దటికో పంపించివేశారు. ఈజిప్టు సమితి అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసింది. ఈ అధిక్షేపణ వారికి అందింది లేనిది ఇంకా తెలియదు. కెయిరోనుంచి సయిద్ రేవు వార్తలు అందడానికి ఇప్పుడు చాలా ఆలస్యం అవుతోంది. ఇక ఇంతకీ ఈరోజున ఈ ఖైదీల అప్పగింతలు జరగలేదు.

ఈజిప్టు ఈ విషయాన్ని సమితి కార్యదర్శికి గూడా తెలియజేసింది. జనరల్ బరన్స్ గూడా ఆ కార్యదర్శికి ఈ సంగతి గూర్చి తెలియజేశారు. అందువల్ల ఆయన ఇందులో కల్పించుకోగలరని అనుకుంటున్నారు.

అయితే ఫ్రెంచి దురాక్రమణదారులు ఈజిప్షియన్ యుద్ధఖైదీలను ఇంకా ఇట్లా ప్రవాసం తీసుకుపోతున్నట్లే వార్తలు వస్తున్నాయి.

నిన్నటి రోజున వీరు సయిద్ రేవు నుంచి కదిపిన తమ 4 యుద్ధనౌకల మీద 127మంది ఈజిప్షియన్ యుద్ధఖైదీలను బలవంతంగా ఎక్కించుకుపోయినట్లు మాస్కో రేడియో ప్రకటించింది. ఈ పని సమితి ధర్మాలకు, అంతర్జాతీయ న్యాయాలకు గూడా వ్యతిరేకం అని మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

నగరంలో దోపిడీ

ఇది ఒక్కటేగాక సయిద్ రేవులో ఆంగ్లో-ఫ్రెంచి దురాక్రమణదారులు ఇంకా చాలా దుర్మార్గాలను చేస్తున్నారని, నగరాన్ని దోచుకుంటున్నారనీ, ప్రజల నగలను, గడియారాలను, ఇళ్ళల్లోని కొయ్యసామాగ్రిని, ఇతర విలువగల సామానులను ఎత్తుకుపోతున్నారని గూడా మాస్కో రేడియో చెబుతున్నది. సయిద్ రేవు ప్రజలను ఈ దురాక్రమణదారులు నానా కష్టాలు పెడుతున్నారు. మొన్నంటే మొన్న ఈ దురాక్రమణదారులు ఒక ముసలివాణ్ణి కాల్చివేసివేశారు. ఈ ముసలివాడు తీగల అవసరమున్న ఒక చంటిపిల్లవానికి పాలు అందిస్తున్నాడు. అందుకు బలిచేశారు. ఈ ఘోరాలను సమితి సైన్యాలు అరికట్టవచ్చు. కాని అలా అట్లా చెయ్యడం లేదు అని గూడా ఈ రేడియో ప్రకటించింది.

మహాపురుషుడు నాగార్జునుడు

లామాల జోహార్లు

హైదరాబాదు, డిసెం 21: "ఆచార్య నాగార్జునుడు, ఆయన ప్రధాన శిష్యులు ఆర్యదేవాదులు చేసిన బోధనల సారాంశాన్ని అనుసరించి మనం ఐహిక సుఖాలను, ఆముష్మిక శాంతిని ఎన్నుకోవలసి ఉన్నది. సర్వ భూతకోటి బాధ నివారణకూ, సుఖశాంతులకూ మనం ఐహికవాంఛలు తెగకొయ్యాలి. వారి ఆత్మలశాంతికి సుఖానికీ కృషిచేసి ఆముష్మికాన్ని సాధించాలి. ఏతత్ లక్ష్యసాధనకు మన ప్రభువైన బుద్ధుని బోధనలు ప్రచారం చేసి ప్రపంచ శాంతిని సాధిద్దాం"అని శ్రీ దలైలామా నిన్న సాయంత్రం నాగార్జున కొండదగ్గర తమకూ, శ్రీ పంచన్‌లామాకూ జరిగిన సత్కారానికి సమాధానం చెబుతూ అన్నారు.

శ్రీ దలైలామా, శ్రీ పంచన్‌లామా, వారిబృందం నిన్న చరిత్ర ప్రసిద్ధమైన నాగార్జునకొండ దర్శించి బుద్ధ నిక్షేపాలకు పూజచేసి, ఇట్టి మహిమాన్వితస్థలానికి వచ్చినందుకు తమ సంతోషం వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరపున వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, మాచెర్ల పంచాయతి తిరపున శ్రీ ధర్మరాజసుధి, నాగార్జున బౌద్ధవిహారం పక్షాన శ్రీ ఐ. రంగనాయకులు లామాలకు స్వాగతం చెప్పారు. ప్రజలు హర్షధ్వానాలు చేశారు. డాక్టర్. సుబ్రహ్మణ్యం బౌద్ధ నిక్షేపాల ప్రతిమలను, గ్రంథాలను శ్రీ దలైలామాకు, శ్రీ పంచన్‌లామాకు బహూకరించారు. శ్రీ పర్వతం మీద లామాల సత్కారార్థం అక్కడ

బహుభాషాజ్ఞాని: ప్రతిభాశాలి

బూర్గుల రామకృష్ణరావుకు డా॥ పట్టాభి జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య నిన్న సాయంత్రం వెంకట్రామరెడ్డి మహిళా కళాశాలలో కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వారు బహుభాషాజ్ఞాని, ప్రతిభాశాలి, యని ప్రశంసించారు.

హైదరాబాదు మహిళా విద్యాసంఘ ఆధ్వర్యాన జరిగిన యీ సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షతి వహించారు.

శ్రీ ప్రకాశంపంతులు, మంత్రులు మంత్రులు శ్రీయుతులు, కొండా వెంకటరంగారెడ్డి, కళా వెంకట్రావు, బలుసు ప్రభాకర పట్టాభి రామారావు, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రచారశాఖ డైరెక్టరు శ్రీ శేషిల కాశీపతి, చెరుకువాడ వెంకటనరసింహం, ముదిగంటి జగన్నాథశాస్త్రి, ప్రభృతులు వచ్చారు.

కూడుపాటి హనుమంతరావు గారు స్వాగతమిస్తూ శ్రీ రామకృష్ణరావు హైదరాబాదు మహిళా విద్యాసంఘ అధ్యక్షురాలుగా కళాశాలకు స్థలసేకరణలోను ఇతర విధాల చేసిన సేవను ప్రస్తుతిస్తూ అటి మహామహుని చిత్రపటాన్ని ఆంధ్రోద్యమ పితామహులైన పట్టాభి సీతారామయ్యగారు ఆవిష్కరించడం ఔచిత్యం అన్నదన్నారు.

శ్రీ సంజీవరెడ్డి మాటాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు శ్రీ పట్టాభి, శ్రీ ప్రకాశం, శ్రీ కూడుపాటి, శ్రీ బూర్గుల, వాలుగు స్తంభాలవదగినవారనీ, రామకృష్ణరావు గారితండ్రి విజ్ఞాని చిత్రపటాన్ని తమ గురుతుల్యులయిన పట్టాభి సీతారామయ్యగారు ఇహరంగపరచడం ఆనందదాయకమని అన్నారు. తమ కళాశాలలో చదువుతున్న పిల్లలంటే పెళ్లి చేసుకోవడానికు పిల్లవాళ్లు ముందుకు వస్తారని మొదట్ల కోర ప్రధానాధ్యాపకురాలు చెప్పిందని ఈ కళాశాల విద్యార్థినులు కళాశాలకట్టి పేరుతెస్తే దానికి అవసరమైన ద్రవ్యబలం అన్నీ రాగలవన్నారు.

శ్రీ పట్టాభి మాటాడుతూ శ్రీ ప్రకాశంపంతులు, శ్రీ కూడుపాటి, ప్రభృతుల సమక్షంలో తనకీ గౌరవం జరుగుతున్నందుకు, ఆంధ్రరాష్ట్ర అభ్యుదయాన్ని చూడగలిగినందుకు సైద్ధాంతికవాదాలర్పించారు. ఇంకా యిలా చెప్పారు.

"రామకృష్ణరావుగారు బహుభాషాజ్ఞాని, సంస్కృతాంధ్ర కన్నడ, ఉర్దు, మరాఠీ, హిందీ, పార్శీ, భాషలు బాగా తెలుసుని కొలాసుగుణమైన ప్రజ్ఞను ప్రజ్వరిల్లచేసుకున్న ప్రతిభాశాలి. చిరకాలం రాజకీయరంగంలో కృషిచేసి సరియైన సమయంలో విశాలాంధ్ర నిర్మాణంకురించి వారుచేసిన ప్రకటనే విశాలాంధ్ర నిర్మాణానికి ప్రధాన కారణమైనది. వారు చేసిన నిరంతరకృషివల్ల యీ రాజ్యం యీ స్థితికి తెచ్చినందులకు వారిని అభినందించాలి." విశాలాంధ్రకు ముందట్నే 1908 లో కాశీ శ్రీరామశాస్త్రి అంకురార్పణ చేశారు. 1917 నుంచి రామకృష్ణరావుగారితో వారకు పరిచయం వున్నది. వారి రాజకీయ పరిజ్ఞానాన్ని ప్రజాహితి సేవను కొనియాడవలసి వున్నది."

"స్త్రీలు బహుభాషలు నేర్చుకోవాలి. ఇతర భాషల ఉత్తమ గ్రంథాల అనువాదానికి ముఖ్యమంత్రి ప్రభుత్వం తరఫున భూరి విరాళం ఏర్పాటు చేయాలి. ప్రతివారు మాతృభాష, సంస్కృతం, హిందీ, విదేశ భాషలలో కొన్నిటిని నేర్చుకోవాలి. మన్యప్రదేశ్ ప్రభుత్వం లక్షి రూపాయలు భాగవతారి గ్రంథాలను ఇతర భాషలలోని గ్రంథాలను అనుకరించడానికి విరాళం ఇచ్చింది."

శ్రీ యల్. శంకరనారాయణరావు వందనమర్పించారు.

తిరుపతి పురపాలక సంఘ సమావేశం

తిరుపతి, డిశం 18: పురపాలక సంఘం చేసు శ్రీ పి. యస్. విరాస్వామినాయుడు అధ్యక్షతన సమావేశమై సభాకార్యక్రమాలను, చర్చలను తిరిగి ఆచ్ఛాదించి సభ్యులకు పంచుతూ వుండాలని నిశ్చయించారు.

1956 మొదటి అర్ధ సంవత్సరానికి సభ్యుడు శ్రీ యస్. యం. కృష్ణారెడ్డి వకాలంలో పన్ను చెల్లించలేదు గనుక అతనికి సభ్యత్వం వుండేరాదని శ్రీ పి. యస్. గురవారెడ్డి ఆక్షేపణ తెలుపగా పన్ను చెల్లింపు అదేశం ప్రభుత్వపు తీర్పు వనుసరించి సరిగా ఇవ్వాలేదని చెపుతూ అధ్యక్షుడు ఆ ఆక్షేపణను త్రోసిపుచ్చారు.

తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుడు

(1వ పేజీ 7వ కాలం తరువాయి)

డం మొదలైనవి హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు చరిత్రలో ముఖ్యమైన ఘట్టాలన్నారు. శ్రీ నీలం సంజీవరెడ్డి కోరికపై మంత్రివర్గంలో చేరిన ఆరుగురు సాలపాటు అయినా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగ వుండగలరుతామనుకున్నామని, కాని కాంగ్రెసు కార్యవర్గం ప్రస్తుత విధానం ప్రకారం ఆలా వుండడం సాధ్యపడలేదని తెలిపారు.

తరువాతి శ్రీ వరసింహారావు రాజీనామాను అంగీకరిస్తూ ఆయన చేసిన సేవలకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ వట్టూరి బసవరాజు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

అభ్యర్థుల ఉపసంహరణకు అవకాశం ఇచ్చేటందుకు రెండున్నర గంటలు సమావేశం వాయిదాపడినది. నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వాసుదేవ నాయక్ ఎన్నికల అధికారిగ నియుక్తులైనారు. మళ్లీ సాయంకాలం సమావేశం జరిగింది. శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు, శ్రీ అచ్యుతరెడ్డి, తిమ అభ్యర్థిత్వాలను వుపసంహరించుకున్నారని కోగా, నరోత్తమరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శ్రీ వాసుదేవనాయక్ ప్రకటించారు.

శ్రీ నరోత్తమరెడ్డిని అభినందిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యకలాపాలలో ఆయనతో పూర్తిగా సహకరిస్తామని శ్రీ జె. వి. నరసింగరావు అన్నారు. మరికొందరు కూడా ఆయనను అభినందిస్తూ మాట్లాడారు.

శ్రీ నరోత్తమరెడ్డి కృతజ్ఞత తెలుపుతూ ఎన్నికల నిర్వహణవంటి గురుతర బాధ్యతను నిర్వహించడంలో తనకు అందను అన్నివిధాల తోడ్పడాలని తాను ఇటువంటి బాధ్యతను వహించడం ఇది మొదటిసారి అయినందున సభ్యుల సహకారం ముఖ్యంగా శ్రీ వరసింగరావు తోడ్పాటు చాలా అవసరమన్నారు.

ఈ ఉదయం జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో వ్యవస్థకు సంబంధించిన పెక్కు విషయాలు చర్చకు వచ్చాయని తెలిసింది. ప్రదేశ్ ఎన్నికలవిచారణ సంఘ సభ్యులుగా శ్రీయుతులు యస్. బి. జాయక్, బి. బి. గురుమూర్తి వెంకటస్వాములను కార్యవర్గం ఎన్నుకున్నది. శ్రీ పి. హనుమంతరావు యీ సంఘ సభ్యుడుగా యథాప్రకారం వుంటున్నారు.

ఇంకా అనిశ్చితంగావున్న సందర్భాలన్నిటినీ 15 రోజుల్లోగా పరిష్కరించమని కార్యవర్గం విచారణ సంఘాన్ని కోరినట్లు తెలిసింది.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికకాగా ముందు శ్రీ నరోత్తమరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికాధికారిగాను, ప్రచార శాఖాధిపతిగాను పని చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్‌లో ఆయన సభ్యుడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు.

శాసన ప్రదేశ్ కాంగ్రెసు పర్వ సభలో 101 మంది సభ్యులు పాల్గొన్నారు. మొత్తం సంఖ్య 111.

కాశీకలామాల ప్రయాణం

విజయవాడ, డిశంబరు 21: శ్రీ దలైలామా, శ్రీ పంచన్‌లామా వారి శిష్యబృందంతో నిన్న వాగార్జునకొండ సందర్శించి ఉదయం ప్రత్యేక రైలులో గురజాలనుంచి ఇక్కడికి తిరిగివచ్చారు.

వీరు మరో ప్రత్యేక రైలులో ప్రయాణమై ఇక్కడ నుంచి కాశీకి బయలుదేరారు.

రైలుస్టేషన్‌లో అనేకమంది ప్రజలు గుమిగూడి లామాలను చూచి హర్షధ్వానాలు చేశారు.

మాచెర్లలో వ్యాధిగ్రస్తులకు లామాల విరాళం

హైదరాబాదు, డిశంబరు 21:— మాచెర్లలో మలేరియావల్లా, కలరావల్లా బాధపడిన వారిపుటుంబాల సహాయార్థం శ్రీ దలైలామా, శ్రీ పంచన్ లామా తలా ఒకటి వయ్యి రూపాయలు విరాళం ప్రకటించారు.

యిటీవల మాచెర్లలోనూ, చుటుప్రక్కల గ్రామాలలోనూ కలసి 100 మందికి కలరా తగిలి వారిలో 18 మంది మరణించారు.

గుంటూరులో స్వాగతం

శ్రీ దలైలామా, శ్రీ పంచన్ లామా చరిత్ర ప్రసిద్ధమైన బౌద్ధక్షేత్రం నాగార్జున కొండను సందర్శించే నిమిత్తం వెడుతూ ఇక్కడి రైలుస్టేషనులో 20 నిమిషాలు ఆగారు. జనం స్టేషనులో గుమిగూడి హర్షధ్వానాలు చేశారు. కలెక్టరు ఆంతరంగిక సలహాదారుడు శ్రీ లక్ష్మీపతి, శ్రీయుతులు వెంకటస్వామి, వి. వి. పున్నయ్య, టి. జాలయ్య లామాలకు స్వాగతం చెప్పారు. ఆంధ్ర ప్రాథమికోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు, విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. రాజగోపాలాచారి పూలదండలు వేశారు.

వారిరువురు ప్లాట్‌ఫారం మీదికి వచ్చి ప్రజలకు భారతీ సంప్రదాయాన్ని అనుసరించి వందనం చేశారు.

రూపనగుడి నారాయణరావు సాహిత్య సేవ

హిందూపురం సభలో సన్మానం

హిందూపురం, డిసెంబరు 17: మహాభారతం రచిస్తున్న రూపనగుడి నారాయణరావుగారికి విన్న శ్రీరాదా విద్యాపీఠం తరఫున సన్మానం జరిగింది. మహాభారతి పాశిస్త్యంపై గోష్ఠి జరిగింది. శ్రీ యం. వి. సంజీవాచార్యులు అధ్యక్షతి వహించారు.

శ్రీ కె. వి. కృష్ణమూర్తి ప్రారంభించారు. శ్రీ కలూరు అహోబలరావు శ్రీ నారాయణరావును పరిచయం చేస్తూ 74 సంవత్సరాల వయస్సు వచ్చినా పట్టుదలతో తమ రచనను సాగిస్తున్నందుకు వందనములు తెలిపారు. వారి బాషా సేవను ప్రశంసించారు. పీఠం తరఫున "సాహితీశిల్పి" బిరుదు ప్రదానం చేశారు. పద్మావతి పత్రాన్ని శ్రీ సందరత్నం శేషప్ప చదివారు.

శ్రీ నారాయణరావు తాము అరణ్యపర్వం మినహా అను శాసనిక పర్వం వరకు వ్రాశామని తితిమాది కూడా దైవానుగ్రహంతో పూర్తి చేయగలమని చెప్పారు. రామాయణం, భారతం, ప్రబోధించే నీతి సూత్రాలను, నిష్కల్మషతను, వివరించారు. తమ మహాభారతి రచన నుంచి కొన్ని ఘట్టాలు వినిపించారు.

కె. బి. గౌతమ, శాకరాజశర్మ కె. శేషశర్మ, బాబన్న, గుండాశాస్త్రి, గురుమూర్తిగారులు ప్రసంగించారు.

శ్రీ దుర్భా కృష్ణయ్య వందన మర్పించారు.

సంస్కృతసాహితీ గురుకుల సంస్థ

ఏర్పాటు చేయాలని విద్యా పరిషత్తు నిర్ణయం

విజయవాడ, డిశం 17: ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్ కార్యాచరణ సమితి సమావేశం శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షతన నిన్న జరిగింది. సంస్కృతి పరిషత్తుకు అనుబంధంగా సంస్కృతి ప్రారంభపరీక్షలకు అవకాశం కల్పించాలని నిశ్చయించారు. సంస్కృతి విచారణ సంఘం ప్రశ్నావళికి సమాధానాలు రూపొందించారు.

సంస్కృతి సాహితీ గురుకులం పేరుతో ఒక విద్యాసంస్థ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. శ్రీ గాజుల పల్లి హనుమచ్ఛాస్త్రి మృతికి విచారం వెల్లడించారు.

నెహ్రూ స్పష్టీకరణ

(1వ పేజీ 2వ కాలం తరువాయి)

కుండా నివారించగలగడం, ఇదే విశేషం"

గాంధీజీ చూపిన సహన మార్గం

సమస్యలను ప్రపంచదృష్టితో, సమగ్రదృష్టితో గమనించడం అవసరం అని శ్రీ నెహ్రూ అన్నారు.

శత్రువుతో నైనా సరే, ముమ్మందు రాజీకీ, సఖ్యతికు అవకాశం లేని విధంగా మాట్లాడ్డంతో వ్యవహరించకూడదని గాంధీమహాత్ముడు చేర్చిన పాఠం అన్నారు.

పూర్వం ఎంతిగా పోరాడినా, ఈ విషయంలో బ్రిటన్ భారతదేశాలు ఆదర్శం చూపాయి. ఉభయ పక్షాల ఆమోదంతో భారతీయులు స్వాతంత్ర్యం సంపాదించుకున్నారు. వీని ఫలితంగా రెండు రాజ్యాలమధ్య స్నేహం పెరిగింది.

తరతరాలుగా రోమన్ కేథలిక్‌లతో పోరాడి వారెండు దేశాల ప్రజలు వైరాలనుమరిచి స్నేహంతో వర్తించడం అపూర్వం.

ఇందుకు రెండు దేశాలనూ అభినందించవలసిందే. అయితే, కొంతవరకూ గాంధీజీ చూపిన విలువుబాట ఇందుకు కారణం అని చెప్పాలి. గాంధీజీ ఎప్పుడూ ఇలా చెప్పేవారు:

"మారోక ఆదర్శంకోసం, - స్వాతంత్ర్యంకోసం- పోరాడుతున్నారు. మీరు బ్రిటిషు సామ్రాజ్యవాదంతో పోరాడుతున్నారేకాని బ్రిటిషు ప్రజలతో కాదు. బ్రిటిషువారితో మీరు స్నేహంగా ఉండాలి"

భారతదేశంలో అప్పుడప్పుడు జరిగిన కొన్ని సంఘటనలకు విపరీత క్రోధ ద్వేషాలు రెచ్చకపోలేదని శ్రీ నెహ్రూ అన్నారు. కాని ఎన్నడూ, ఎంతి ఉద్రేకాలు పెరిగిన సమయంలోకూడా భారతదేశంలో ఉద్రిక్త జనసమూహాల మధ్యనుంచికూడా బ్రిటిషు జాతీయులు ఎలాటి హానికి గురికాకుండా నడిచి వెళ్లగలిగేవారు. ఇది అపూర్వం.

అంటే భారతీయులు ఇతరులకంటె శాంతి ప్రియులని చెప్పడం లేదన్నారు. చిక్కులూ బాధలూ కలిగి సమ్మెలు మానవాళిలో ఇతరుల మాదిరే భారతీయులూ దుర్బలులే అవుతారు. కాని గాంధీజీ తమ బోధల్ని పదేపదే చెబి శిక్షించేవారు.

నిగ్రహంతో వర్తించాలి

ఏ అంశంలో కాని పరిణామానికీ అవరోధం కలిగించే పని ఎంతి ఉద్రిక్తతలోనూ చెయ్యకూడదు. వైరద్వేషాలు పెరిగే ఏ పనీ చెయ్యకూడదు. ప్రపంచంలో ఇప్పటికే కొలసి పంతి వైరాలూ ద్వేషాలూ ఉన్నాయి. అందరూ అది చదివి చూస్తున్నదే. అందరూ కేవలులు కాలేరు. కాని కొంతి నిగ్రహంతో, భాగ్యశాలిగల వ్యక్తులుగా, జాతులుగా, మన ఆదర్శాలేవి కొరులు కోసక్కర లేకుండానే వ్యవహరించవచ్చును. రాజీకి సఖ్యతికు మార్గం ఉండకపోదు.

సైనికకూటాల నెందుకు వదలుకొ కూడదు!

ఇటీవల తూర్పు హంగరీలో జరిగిన దుర్ఘటనలు దారుణమైనవే. ఈ విషాద ఘటనల ఫలితంగా కొంతి మంచి కూడ కనపడక పోలేదు అని శ్రీ నెహ్రూ అన్నారు.

దోషం, దుష్టం అనుకొన్న దానిని ప్రపంచం సహించదనీ, అలా సహించని సంకల్పానికితగినంతి బలం చేకూరిందనీ ఇప్పుడు రుజువయింది.

ఇక ముందు ఏ దేశం కాని-బలవత్తరమైనది కాని, బలహీనమైనది కాని-ప్రపంచాభిప్రాయం ప్రతిఘటించగల విషయాలలో సాహసానికి దిగే ముందు కొంతి తిమాయిస్తుంది.

అంటే ప్రపంచంలో అంతరాత్మ ప్రబోధం కలుగుతోందన్న మాట.

ప్రపంచాన్ని ఒప్పించ వచ్చునన్న నమ్మకం ఉన్నప్పుడే ఇంక ఏ దేశమైనా ఎటువంటి చర్యలనైనా-దుర్మార్గాలైనా సరేదిగుతుంది. బలవంతమైన రాజ్యమైనా పరిచిత్తం వచ్చినట్లు ప్రవర్తించడానికి వీలుండదు.

ఈ పరిస్థితిలో ఆయుధ బలాలకు బదులు, ఈ ప్రపంచాభిప్రాయాన్నే రక్షణగా ఎందుకు వినియోగించుకోకూడదు?

సైనిక కూటాలు ఒప్పందాలను తుడిచిపెట్టి, పరస్పరం దాపరికం లేకుండా ముఖాముఖీ తగవులనెందుకు చర్చించుకో కూడదు? ఇదందుకు సాధ్యపడదు?

తగవు లేవైనా వస్తే, వ్యక్తులమధ్య తగవుల మాదిరే, ఇక్కడ సమితిలోనో మరొకచోటనో వాదించి ఎందుకు పరిష్కరించుకో కూడదు?

ఇంక అటో ఇటో ఏదో ఒక మార్గం నిర్ణయించుకోక తప్పని తరుణం వచ్చింది.

ఈజిప్టు హంగరీ

చరిత్ర పరిణామంలో ఈ తప్పు హంగరీ సంఘటనలు ఒకి కొత్తఘట్టాన్ని తెచ్చిపెట్టాయి.

నిజానికి ఈ పరిణామాలు ఇదివరలోనే ప్రారంభమయింది. కాని ఈ సంఘటనలతో వాని స్వరూపం అందరికీ కనపడేటంగా బయటపడింది.

ఈ విషయాన్ని ఈ మహాసభ పరిష్కరించాలి. సకలదేశాలూ క్రోధం మాని, ఇతరులను పరాభవించేటోళ్లకు చంపుకుని, సహానుభూతితో ఈ సమస్యను పరిశీలించడం అవసరం.

యుద్ధాలు మనుష్యుల మస్తిష్కాలతో పుట్టివస్తాయి

ఏగో ఘనకార్యం సాధించవచ్చునని ఆశవల్ల యుద్ధాలు ప్రారంభిం కావు. మనుష్యుల పుత్రలలో జరిగే దేనివల్లనో అవి సంభవిస్తాయి

యుద్ధాలు మానవుల మస్తిష్కాలలో ప్రారంభిమౌతాయని సమితి సాంస్కృతికసంస్థ నివేదించింది. అదే సంపూర్ణ సత్యం.

అందువల్లనే ఎవరు ఏ నిర్ణయం చేసినా, ఏం చేసినా, సైపమ్యాలను రెచ్చగొట్టకుండా, ఉన్నవి పెరగకుండా జాగ్రత్త పడ్డం ఎంతో అవసరం.

ఏ పరిస్థితిగానీ విషమించకుండా నివారించడం ప్రధమకర్తవ్యంగా భావించాలి. ఏది ఏమైనా విస్తృతి యుద్ధం సంభవించకుండా అంతకూ జాగ్రత పడాలి. అటువంటి యుద్ధమే సంభవిస్తే ఎవరెంతి న్యాయం అని ఏ మాత్రాలను ఏ ఆదర్శాలకు అంటిపెట్టుకున్నా, సర్వం నాశనం కావడం తథ్యం.

అనేక నూతన మారణాస్త్రాలు రూపొందాయి. వీనివల్ల యుద్ధం అనేది బొత్తిగా నిషిద్ధమై పోయింది.

మతిస్థిరం ఉన్న దేశాలకు, ప్రపంచానికి యుద్ధం తలచరానిదయింది.

యుద్ధాలు ఎల్లప్పుడూ జెడ్డవే. అవి ఏనాడూ ఏ సమస్యలనూ పరిష్కరించలేదు: పోగా విశేష విధ్వంసం, లెక్కలేనన్ని బొత్తి సమస్యలు తెచ్చిపెడుతూ వచ్చాయి

సైనిక కూటాలవల్ల నిరాయుధీకరణకు అవరోధం

దేశాలమధ్య పరస్పర సహనంవల్లనే యుద్ధాలు నివారించవచ్చు. అన్ని దేశాలూ సహనం చూపాలి.

సహనం అంటే ఆదర్శాలపట్ల నిర్లక్ష్యం కాదు, నిస్తబ్దత కాదు. అది క్రియాత్మకమైనది.

సైనికకూటాలూ ఒప్పందాలకు ఈనాటి ప్రపంచంలో స్థానం లేదు. నిజానికి ఈ కూటాల్లో చేరేవారికే అవి అవసరం. దీనివల్ల ఇతర రాజ్యాలతో వైరం రెచ్చగొట్టడం ఒక్కటే ఫలితం కనపడుతోంది. దీనివల్లనే నిరాయుధీకరణ సమస్య జానాటికీ క్లిష్టతరమౌతోంది.

ఒక దేశంలో పది రాజ్యాల సైన్యాలుంటే, అది మనస్తాపాలకు కారణం. అది సమాజం కాదు. పోనీ అంటే అనుకున్న క్షేమభావం కలగడం లేదు.

ప్రపంచాభిప్రాయమే అన్నిటికంటె బలీయమైనది.

ఈ నాడు ఎక్కడ ఏ చిన్న యుద్ధం వచ్చినా అది ప్రపంచ యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉంది. ప్రపంచం అంతటా చుక్కల్లా సైనిక స్థావరాలు పెట్టుకుంటూ పోవలసిన అవసరం ఎంతమాత్రం కనపడదు - ఇతరుల్ని కూడా అదే పనికి ప్రేరేపించడం తప్ప.

ఈ పరిస్థితుల్లో సైనిక కూటాల్ని ఎందుకు వదులుకోలేరు.

ఇంక దేశాలన్నీ ప్రపంచాభిప్రాయ బలంపైనే ఆధారపడి, పరస్పర సహనంతో, సహజ మార్గంలో సమస్యలను తగవులను తీర్చుకోడం అవసరం. వ్యక్తిరాజ్య సమితి ఇదే సాధించాలి; అని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత అమెరికాల విభేదాలు

అత్యుక్తులని నెహ్రూ

న్యూయార్క్, డిశం 20: అమెరికా భారత దేశాలమధ్య పెద్దఅభిప్రాయ భేదాలున్నాయనడం అత్యుక్తి, పెద్ద తప్పిదం, అని శ్రీ నెహ్రూ న్యూయార్క్ మేయరు విందులో ప్రసంగిస్తూ అన్నారు.

కొన్ని కొన్నిటిపట్ల అభిప్రాయ భేదాలు, మతి భేదాలూ ఉండవచ్చు. అమెరికాలోనే ప్రజలలో భావభేదాలుంటాయి. భారతదేశంలోనూ ప్రజలలో భావభేదాలున్నాయి. అది ప్రజాస్వామ్యం సైజులోనే ఉంది. భావ సంఘర్షణలోనుంచే సత్యం ఉద్భవిస్తుంది. అభిప్రాయ భేదాలు ఉండవిస్వ నిలకడగా నిరంతరి పరిపాలనలో ఉంది.

సహనం అవసరం

అంతర్జాతీయ వ్యవహారాల్లో పరస్పర సహనం అవసరం అని శ్రీ నెహ్రూ అన్నారు. దీని అగత్యం భారతదేశ చరిత్రలో పద పద తెలిసి వచ్చింది.

భారతీయుల భావనాగతికి యిదే మూలం. శత్రుత్వంకంటె మేలు ఆదర్శాల కోసం, శత్రువుతో శత్రుత్వం కొనసాగించేకంటె, ఆదర్శాలను విడిచిపెట్టవక్కర లేకుండానే శత్రువుని మిత్రునిగా చేసుకోడం మేలు.

యీ సిద్ధాంతానికి గాంధీజీయే తార్కాణం.

భారతీయులు గాథ విద్వేషాలకు లోనయ్యేవారు కారు. అది కూడా ఒక్కొక్కప్పుడు దౌర్బల్యంగా పనే పరిణమిస్తుంది.

అతి ప్రధాన ఘట్టం

చరిత్రలో నేటి ఘట్టం అత్యంత ప్రధానం అని శ్రీ నెహ్రూ అన్నారు. అణుశక్తి వృద్ధి మొదలైన వాని వల్ల అనేక కొత్త సమస్యలు వచ్చాయి. సమస్యలను పరిష్కరించడంలో కొత్త సమస్యలను సృష్టించడం వివేకంకాదు

యుద్ధాలలో కొందరికి విజయం లభించవచ్చు. కాని కొత్త సమస్యలు ఉత్పన్నం కాకమానవు. అది నిజానికి విజయం అనుకోరాదు. యుద్ధంలో కాని శాంతి సమయంలో కాని అవరోధాలను తొలగించడం ముఖ్యం. అన్నిటిలోకి భవిష్యత్తులో దారితీసే వైషమ్యాలను, కొత్త సమస్యలను రానివ్వకుండా జాగ్రత్తపడ్డం అవసరం.

ప్రవక్త నాయకుడు కాలేడు

అలా అనడంలో ఆదర్శాలు ఒదులుకోవాలని అర్థంకాదు. ఆదర్శాల ప్రకారమే సమస్యలు పరిష్కారం కావాలి.

ఫలితాలు ఎలా వుంటాయో లక్ష్యపెట్టక ఆదర్శాలనే అంటిపెట్టుకునే ప్రవక్తలు ఎన్నడూ ప్రజల నాయకులు కార్యసాధకులు కాలేరు. ప్రవక్తలు సామాన్యంగా నాయకులు కారు.

రాజకీయ నాయకుల మాట వేరు. వీరిలో ఉత్తములు ఆదర్శాలు వదులుకోరు, ప్రజల సహాయంతోనే వానిని సాధిస్తారు.

ఆదర్శాలను ఆర్టే విస్మరిస్తే సర్వం నష్టమే. మరీ ఆదర్శాలకూ, సంతిస్తే నాయకత్వం ఊడిపోతుంది.

మానవుల నాయకులకు ఇదే ముఖ్య సమస్య.

వ్యక్తుల మానసిక స్వాతంత్ర్య వికాసాలకు పూర్తి అవకాశాలు ఉండడం అవసరం అని శ్రీ నెహ్రూ అన్నారు. నిరంకుశపాలనకు వారిని లోను చేస్తే అమాయ్యమైనదే అంతరించిపోతుంది.

ఉత్తి వేదాంతం మాట్లాడేందుకు తమించాలని శ్రీ నెహ్రూ చిరునవ్వుతో విందులో పాల్గొన్న వారిని కోరారు.

అమెరికన్ల ఔదార్యం

భౌతికవిజ్ఞాన, సాంకేతికవ్యాపారాదిరంగాలలో అభివృద్ధివల్ల ప్రపంచంలో అమెరికా నాయకత్వం వహించింది. ఇది నిజమే. కాని శేషలు వీనివల్ల నే ఆ నాయకత్వం ఆ అభివృద్ధి సాధ్యమైనాయనుకోడం పొరపాటని శ్రీ నెహ్రూ అన్నారు.

వీని అన్నిటికీ వెనుకవారి సమాజ ఔదార్యం, ఆర్ద్రగుణం ఉన్నాయన్నారు. అమెరికన్ విప్లవానికి మూలమైన ఆదర్శాలను అమెరికన్లు అక్షరాలా పాటిస్తున్నారన్నారు.

జ్ఞానవికాసం కల మహానాయకుడు

న్యూయార్క్ మేయరు వర్ణన

న్యూయార్క్, డిసెంబరు 20: న్యూయార్క్ మేయరు శ్రీ రాబర్ట్ వాగనర్ శ్రీ నెహ్రూకు సత్కరిస్తూ "జ్ఞానవికాసం కల మహానాయకుడు మానవ క్షేమానికీ, ప్రపంచశాంతికీ జీవితాన్ని అంకితంచేసిన ధన్యుడు, అని ప్రశంసించారు:

న్యూయార్కు చూసిన నెహ్రూ హర్షోల్లాసం

వాషింగ్టన్ నుంచి ఇవాళ అధ్యక్షుని విమానంలో ఇక్కడికి రాగానే "న్యూయార్కు నగరాన్ని మళ్లీ చూడగలిగినందుకు హర్షం ఉల్లాసం కలుగుతున్నాయి" అని విలేఖరులతో అన్నారు.

శ్రీ నెహ్రూ ఆగమనంవల్ల భారత అమెరికాల ప్రజలమధ్య మైత్రి దృఢతరం కాగలదని వారికి స్వాగతమిచ్చిన మేయరు శ్రీ వాగనర్ అన్నారు.

శ్రీ నెహ్రూ నిజంగానే చాలా ఉత్సాహంగా కనపడ్డారు.

శ్రీ నెహ్రూతో పాటు శ్రీమతి ఇందిరాగాంధీ భారత రాయబారి శ్రీ మెహతా, శ్రీ విశ్వే కూడా వచ్చారు.

విమానాశ్రయంలో వారికి శ్రీ కృష్ణమేనన్, శ్రీ ఆర్థర్ లాల్ స్వాగతమిచ్చారు.

శ్రీ నెహ్రూ న్యూయార్కు గవర్నరు శ్రీ హారిమన్‌కు కలుసుకుంటున్నారు.

కాశ్మీరు ఏలేవం

రాజ్యాంగరీత్యా రూఢి అని నెహ్రూ

న్యూయార్కు, డిసెంబరు 21: రాజ్యాంగరీత్యా, న్యాయశాసనరీత్యా, ప్రజాభిమతానుసారం కాశ్మీరు భారతదేశంలో చేరిపోయినమాట రూఢి, అని భారత ప్రధాని శ్రీ నెహ్రూ అమెరికా సమితి సంఘంలో ప్రకటించారు.

కాశ్మీరుకి సంబంధించినది ఒకేఒక ప్రశ్న ఉందన్నారు. అది పాకిస్తాను దురాక్రమణ. అది అర్థం చేసుకోడానికి అది రుజువైనది అన్నారు.

పరూ దేశంలో రూఖ్వెల్టుపతి మొదలైనవారున్నారు.

శ్రీ నెహ్రూ యందు కొంతసేపు మాట్లాడినతరువాత సభ్యులను ప్రశ్నలు అడగవచ్చునన్నారు.

శ్రీ వాసర్ ఎలాటివారని ఒకరు ప్రశ్నించారు.

"చాలా మంచివారు" అని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

అమెరికాలో పరూజానికి శ్వేతజాతి ఉన్నదనీ, రష్యాలో ఉన్నది బానిసజనమనీ వ్యత్యాసం ఎందుకు చెప్పకూడదని సెనేటర్ లేమన్ అడిగారు.

రష్యాలో ఇప్పుడు కనపడుతున్న దోషాలు కనపడ్డానికి కారణం, అక్కడ ఇటీవలనే విప్లవం సంభవించడం అని శ్రీ నెహ్రూ చెప్పారు. అమెరికాలో విప్లవం వచ్చి చాలకాలం గడిచిపోయిందన్నారు.

రెండు దేశాల పాలనాక్రమ పరిణామాల్లోనూ చాలా తేడా ఉందన్నారు.

సూయజ్ లో ఇజ్రేలీ నౌకలరవాణా గురించిన ఒక ప్రశ్నకు పరిగా వివరించుకోక శ్రీ నెహ్రూ అపార్థం చేసుకున్నారు.

సూయజ్ కాలువ ప్రాంతాన్ని ఇజ్రేల్‌కు అడుగుతున్నారనుకుని శ్రీ నెహ్రూ ఉద్రేకం తెచ్చుకున్నారు: "ప్రపంచయుద్ధం ద్వారానే తప్ప ఇజ్రేల్‌కి అది లభించదు" అన్నారు.

తరవాత ప్రశ్న విడమర్చి చెప్పగానే శ్రీ నెహ్రూ తేరుకున్నారు.

భారత దేశానికి ఆర్థిక సహాయం తప్పనిసరే అంటూ, కాని స్వయం కృషిపైనే ప్రతిదేశం అభివృద్ధికి ఆధారపడ్డం మంచిదన్నారు.

భారతదేశం విశేష పరిశ్రమజ్వాలా కార్యం సాధించాలని తమ అభిలాష అన్నారు.

మలయా కామన్వెల్తులోనే వుంటుంది

లండన్, డిసెంబరు 20: స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట కూడా కామన్వెల్తులోనే వుండడానికి మలయా నిశ్చయించుకుందని ముఖ్యమంత్రి టంకు రహీమాన్ నేడొక సమావేశంలో చెప్పారు, మలయాకు వచ్చే వేసంలో స్వాతంత్ర్యం సిద్ధించనున్నది.

బొంబాయిమార్కెట్

బొంబాయి, డిశంబరు 21:

వేండి రెడి	రు. 175-0-0
బంగారం రెడీ	104-15-0
పసరను	68-10-0
వేరుశెనగ విత్తులు	81-14-0
అవిశెవిత్తులు రెడి	36-2-0
అవిశెనూనె	19-10-0
ఆముదం విత్తులు	35-8-0
వేరుశెనగనూనె	18.8-0
సైనర్ విత్తులు	80-

బనిహాల్ సొరంగ మార్గం

22 న రాధా కృష్ణన్‌చే ప్రారంభం

న్యూఢిల్లీ, డిశంబరు 19: వచ్చేవేసవి వారం వాడు, బనిహాల్ సొరంగ మార్గానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఇందులోని రెండు సొరంగ మార్గాలలో పశ్చిమ సొరంగ మార్గం మాత్రం యిప్పుడు తయారైంది.

ఈ 22 న ప్రారంభోత్సవ సమయంలో ఉపరాష్ట్రపతి, కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాంమహమ్మద్‌తో పాటు యీ మార్గంలో ప్రయాణం చేస్తారు. ఇది ఉత్తర కొసమంచి, దక్షిణ కొసవరకు మైలున్నర పొడవుకు ఉన్నది.

ఈ మార్గాన్ని బాగా విస్తృతపరచే వరకు కొద్దిపాటి రవాణాను మాత్రం అనుమతిస్తారు.

బనిహాల్ సొరంగమూలంగా కాశ్మీర్‌కు శీతాకాలంలో సైతం రాకపోకల సౌకర్యం ఏర్పాటు అవుతుంది.

1959 నాటికి యీ సొరంగ మార్గ నిర్మాణం పూర్తి అవుతుందని భావిస్తున్నారు.

ప్రపంచం ప్రసిద్ధమైన సొరంగ మార్గాలలో బనిహాల్ మార్గానికి ఒక విశిష్టస్థానం లభిస్తుంది.

అనూరాధపురం లోని బోధివృక్షం

కొలంబో, డిశంబరు 20: భారతదేశంలోని అనూరాధపురంలోఉన్న బోధివృక్షాన్ని లేపడానికి మహాబోధి ఆలయాధిపతి బర్మా మాజీప్రధాని శ్రీ సుకు అనుమతి ఈయలేదనీ, ఈ విషయంలో తన ప్రయత్నంకూడా విఫలమైందనీ సింహళప్రధాని శ్రీ బండారనాయకే తెలిపారు.

మదరాసు వార్తలు

మదరాసు, డిశం 20: శ్రీమతి మేరీ క్లబ్‌వాలా జస్టిస్‌ను ప్రభుత్వం శ్రీఆర్. ఇ. కౌషల్ పాలే మదరాసు పరిశీలన నియమించింది. ఈమె డిసెంబరు 20 నుండి ఒక సంవత్సరపాటు పదవిలో వుంటారు.

* * *

కళాకారులలోను, ప్రేక్షకులలోను ఉదాత్త భావములను ఉత్తేజపరచే నిజమైన కళ అని మదరాసు ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న కళాక్షేత్రంలో నృత్యప్రదర్శనసభకు అధ్యక్షతవహించి చెప్పారు. పదిసంవత్సరములు కళాక్షేత్రములో శిక్షణ పొందిన శ్రీమతి పుష్పకుభజాని నిన్న భరతనాట్య ప్రదర్శనము చేసింది. శ్రీమతి రుక్మిణీదేవి శ్రీమతి పుష్పకు ప్రేక్షకులకు పరిచయం చేశారు.

లోక్‌సభలో సభ్యుని అబద్ధం

రైల్వే ఉపమంత్రి ఖండన

ఢిల్లీ, డిశంబరు 19: అరియలూర్ రైలు ప్రమాదంలో స్త్రీల పెట్టెల లోని శవాలపై పెట్రోలుపోసి తగులబెట్టారని శ్రీ గోవిందన్ ఉత్తరం వ్రాసారని నిన్న శ్రీ కౌమత్ చెప్పిన మాటలు పూర్తిగా అసత్యమని రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ అన్నారు.

రైల్వే మంత్రికి శ్రీ కౌమత్ ఉత్తరం అందియలేనీ, డిశంబరు 7 న తిరుచినాపల్లిలో జరిగిన బహిరంగ సభలో చేసిన ఉపన్యాస సారాంశాన్ని అచ్చువేసిన కొగితెన్నిమాత్రం ఇచ్చారనీ అయన తెలిపారు. ఈ కొగితెన్ని ఒకే ఒక పంక్తి వ్రాసిన ఉత్తరంతో శ్రీ గోవిందన్ పంపారన్నారు. ఇలాంటి దారుణ సంఘటనలను కూడా రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవడం తగదన్నారు.

శ్రీ కౌమత్‌కు ఉత్తరం అందినట్లు అంగీకరిస్తానీ, కాని తీవ్రఆరోపణలు చేసే సమయంలో సభ్యులు యదార్థ పరిస్థితులను తెలిసికోవాలనీ, వార్తా పత్రికలలోని వార్తలవన్నిటినీ యదార్థాలుగా తీసికోరాదనీ సభాపతి అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

ఇతర కొగితెలతోపాటు రైల్వే మంత్రివద్దకు తెచ్చిన ఈ ఉత్తరం పోయిందట కూడా. తరవాతి ఈ విషయాన్ని శ్రీ జగ్‌జీవన్‌రాంకు తెలుపుదామని కౌమత్ అనుకున్నారట కాని ఆయనను కలిసికోలేదని కూడా అలగేశన్ అన్నారు.

త్వంశుంఠః త్వమేవశుంఠః

ఢిల్లీ, డిశంబరు 19: ప్రత్తిధరల తగ్గింపు విషయమై జరిగిన చర్చలో శ్రీ కౌమత్ ఉపయోగించిన భాషను ప్రస్తావించి, శ్రీ కృష్ణమూచారి ఇలాఅన్నారు: "శ్రీ కౌమత్ నోటికివచ్చినట్టు మాట్లాడారు."

కౌమత్: "మీరు పెట్టుబడిదారీ తత్వంతో మాట్లాడుతున్నారు."

కృష్ణమూచారి: "మీవిమర్శలుకొన్ని చిన్నపిల్లలుచేసే చిలిపిచేష్టలుగా ఉన్నాయి. కాని లోక్‌సభ లో సభ్యుడైనందువల్ల, ఊరుకోవలసి వస్తోంది.

కౌమత్: "మీరు బుద్ధిలేకుండా మాట్లాడుతున్నారు."

"అవసరంగా దుర్భాషలాడకండి. తరువాత ఇద్దరూ చింతిస్తారు. ఇక ఊరుకోండి" అని సభాపతిగాఉన్న శ్రీ భార్గవా మందలించారు.

ఇష్టం వచ్చినట్లు వెళ్లితే ఎట్లా?

మంత్రులకు సభాపతి మందలింపు

ఢిల్లీ, డిశంబరు 20: సమావేశం జరిగే అఖరు సమయంలో మంత్రులు తమ తమ స్థానాలను వదలి వెళిపోవడాన్ని సభాపతి అనంతశయనం అయ్యంగార్ మందలించారు.

ఒక ప్రశ్నకు సమాజసంపదల శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయా సమాధానం చెప్పవలసి ఉండగా, ఆయనకు బదులు విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ శ్రీ మాలీ జవాబు చెప్పారు.

సభాపతి: 'ఆయన తిరుపున మీరు సమాధానం చెప్పతారని నాకు ఎలా తెలుస్తుంది? అఖరు క్షణాలలో తమ పనులను ఇతర మంత్రులకు వదలి వెళ్ళిపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. ఏ శాఖకు సంబంధించిన ప్రశ్నలకు ఆ మంత్రులే సమాధానం ఈయాలి. అంతే కాని ఇతరులకు ఆపని అప్పగించి బయటకు పోకూడదు. ఏదైనా అవసరంమీద వెడితే, అరం చెప్పికోగలను. అలాంటి వారు ఆ సమయం నాకు తెలియ జేయడం మంచిది. ఇందువల్ల అసలు పరిస్థితి ఏమిటో నాకు తెలుస్తుంది."

సభాపతి మందలింపుకు సభ్యులు కరతాళధ్వనులు చేశారు.

తోట, గని కూలీలకు ప్రావిడెంట్ ఫండ్

బిల్లుకు రాజ్యసభ ఆమోదం

ఢిల్లీ, డిశంబరు 19: తోటలలోను, గనులలోను పనిచేసే కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని కలుగచేసే బిల్లును రాజ్యసభ ఆమోదించింది. ఈ బిలును ఇది వరలోనే లోక్ సభ ఆమోదించింది.

ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ యజమానుల వాటా ధనం చెల్లింపు విషయంలో నిబంధనలను సడలించామన్నారు. ఈ నిబంధనల ప్రకారం 15 సంవత్సరాల పాటు ఉద్యోగంచేసిన వారికి యజమానులు నూటికి నూరుపాళ్లు వాటాను చెల్లించాలి. పదినుండి పదిహేను సంవత్సరాల వరకూ ఉద్యోగాలలోఉన్న వారికి నూటికి 75 వంతులు, 5 నుండి 10 సంవత్సరాలకూ ఉన్న వారికి నూటికి 50 వంతులు, మూడు సంవత్సరాల లోపుగా ఉద్యోగంలో ఉన్న వారికి నూటికి 25 వంతులు ముట్టుతుంది.

మరో విషయం ఏమంటే, ప్రస్తుతం యజమానులు చెల్లించే నూటికి 6¼ వంతుల సొమ్మును 8 1/3 వంతులకు పెంచాలని ఆలోచిస్తున్నానని, ఈ వారంలో జరిగే కార్మిక మంత్రుల సమావేశంలో నిర్ణయం జరుగుతుందనీ కూడా ఆయన తెలిపారు.

పెట్టుబడిలో నూటికి పదున్నర వంతులు మించి లాభం పొందకుండా విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థలను నిర్బంధించే బిల్లును, ఢిల్లీలో నూరు రూపాయలలోపు అద్దెల ఇండ్లను ఆక్రమించిన వారికి రెండేండ్లపాటు రక్షణ కల్పించే బిల్లును కూడా లోక్ సభ ఆమోదించింది.

ప్రత్తిధరల తగ్గింపు

లోక్ విమర్శ: కృష్ణమాచారి సమర్థన

ఢిల్లీ, డిశంబరు 19: దేశ శ్రేయస్సు దృష్ట్యా నే ప్రత్తిధరలను ప్రభుత్వం తగ్గించిందని నిష్పాక్షిక న్యాయమూర్తి ఎవ్వరైనా తీర్పు ఇవ్వగలరని లోక్ సభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమూచారి అన్నారు.

ఈ ధరల తగ్గింపుపై ఒక గంటపాటు చర్చ జరగాలని కోరుతూ ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ కౌమత్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కొంతమంది అనుకూలవ్యక్తుల నిమిత్తమే గరిష్ట ప్రత్తిధరలను ప్రభుత్వం తగ్గించిందన్నారు. ఒక పుట్టి ప్రత్తి ధరను 840 రూపాయలమండి 700 రూపాయలకు తగ్గించడంలో ప్రభుత్వం ఎంతో నిరంకుశంగా ప్రవర్తించిందన్నారు.

కౌమత్ వాదాన్ని హిందూ మహాసభ్యుడు శ్రీ యస్. సి. ఘట్టర్జీ, ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ గురుపాదస్వామి సమర్థించారు. ప్రభుత్వచర్యను కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. సి. సోధరీ, వ్యాపారస్తుడు జి. డి. సోముని (స్వతంత్రసభ్యుడు) సమర్థించారు.

ప్రత్తికి సరియైన ధరలనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తోందనీ, పరిస్థితి వ్యాపారజాదరుల చేతులలోనికి పోతూండడం వల్ల ప్రభుత్వం కృతనిశ్చయంతో వ్యవహరించాలని ఈస్టిండియా ప్రత్తి సంఘ అధ్యక్షుడు ప్రభుత్వాన్ని అభ్యర్థించారనీ, ఉత్పత్తిదారులవద్ద నిలవలు ఉన్నాయనడం నిజంకాదనీ, ప్రభుత్వచర్యవల్ల దళారులకే నష్టం కలిగిందనీ ఆర్థికమంత్రి అన్నారు.

న్యూఢిల్లీ, డిశంబరు 19: పగుళ్లు రవాణా తగిన కారణంగా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయటం జరిగిందని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ పి. వి. అలగేశన్ లోక్ సభలో చెప్పారు.

రామకవి కృష్ణకథావిపంచి

త్యాగరాయ కళాశాలలో కావ్యగానం

మద్రాసు, డిశంబరు 19: త్యాగరాయ కళాశాల ఆంధ్రవిజ్ఞానసమితి యాజమాన్యాన నిన్న సాయంకాలం మైసూరుయువరాజ కళాశాలఆంధ్రోపన్యాసకుడు శ్రీ బాడాల రామకవి తాము రచించిన 'కృష్ణకథావిపంచి' అనే కావ్యంనుంచి కొన్ని రసవత్తర ఘట్టాలను గానంచేశారు. శ్రీ బులుసు వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు.

ఆంధ్రోపన్యాసకుడు శ్రీ తిమ్మావజ్ఝల కోదండరామయ్య స్వాగతం చెబుతూ 'ఈనాడు దేశంలో పలు చోట్ల పద్యగోష్ఠినాలు జరుగుతున్నవి. కాని వాటిలో చాలావరకు ప్రాంతీయాభిమానంతో కులాభిమానంతో—లబ్ధప్రతిష్ఠులయి ఆరికంగా కూడా మంచిస్థితిలో ఉన్నవారికే జరుగుతున్నవి. యువకులు, ఉత్సాహవంతులు అయిన కవికుమారులకు తగిన ప్రోత్సాహంఇచ్చి, పెద్దయెత్తున కొత్తపోయిబా—కనీసం వారు రచించిన గ్రంథాల అచ్చువేసుకొనేందుకయినా సహాయం చేయడం అవసరం అన్న అభిప్రాయంతో నే ఈ సమావేశం ఏర్పాటుచేశాను. ఈ ప్రోత్సాహంతో యువకులయిన శ్రీ బాడాల రామకవి మరింత పరిశ్రమ చేయగలరని ఆశిస్తున్నాను' అన్నారు.

శ్రీ బులుసు వెంకటరమణయ్య మాట్లాడుతూ నలభైసంవత్సరాలకు పూర్వం ఆదివూడి సోమనాథరావుగారు చక్కని కవితలో శ్రీకృష్ణదేవరాయల చరిత్రను రచించారనీ, యువకులయిన శ్రీ రామకవిగారు అదే యితివృత్తంతో 'కృష్ణకథావిపంచి'ని రచించడం ముదావహమనీ అన్నారు. యువకులకు ప్రోత్సాహం ఇవ్వడం మంచిదే. కాని ఆప్రోత్సాహాన్ని అవకాశంగా తీసుకుని యువకులు గర్వితులై యతోధికంగా పరిశ్రమించడం మానకూడదు అని అన్నారు.

తరువాత శ్రీ రామకవి తాము తమ కావ్యానికి 'కృష్ణకథావిపంచి' అనే పేరు పెట్టడంలో గల ఆంతర్యాన్ని వివరిస్తూ అందలి యేడు అధ్యాయాలలో ఆ యా అధ్యాయాలలోని విషయాన్ని బట్టి అపారి, హంస్వాని, ఆనందభైరవి, కదనకుతూహలము ఇత్యాదిగా రాగాలపేర్లు పెట్టినానని చెబుతూ శ్రీకృష్ణదేవరాయల వ్యక్తిత్వం, చరిత్రతెమ్మలా కావ్యరచనకు ప్రోత్సహించింది తెలియజేశారు. పిదప వారు తమకావ్యంనుండి భువనవిజయసందర్శనం, చిన్నాదేవి కృష్ణరాయల ప్రణయం, తిమ్మరుసు ప్రబోధం మొదలయిన ఘట్టాలను గానంచేశారు.

కళాశాల ఆంధ్రోపన్యాసకుడు శ్రీ దల్లా రాధాకృష్ణశర్మ కవిని గూర్చి ప్రశంసావాక్యాలు పలుకుతూ రామకవిగారు తమకావ్యంలో సంగీతసాహిత్యాలకు అపూర్వసమ్మేళనం చేశారనీ, తెనాలి రామలింగనివలె వీరు అక్కడక్కడ తమకావ్యంలో ప్రయోగించిన జాతీయాలు, పలుకుబళ్లు తెలుగుదనం చాటుతున్నవనీ చెప్పారు.

శ్రీ బిట్రా భావనారాయణ కవిగాన పద్ధతిని ప్రశంసిస్తూ తాము రచించిన పద్యాలను చదివారు.

శ్రీ మర్చు శ్రీరాములుశెట్టి (కళాశాలాపాధ్యక్షులు) ప్రసంగిస్తూ తాము కావ్యం వింటూ రసపరవశులమయినామనీ, సాహిత్యం సంగీతంతో చక్కని మేళనం పొందడంవల్లనే యీ కావ్యం యింతగా తమ్మాకర్షించిందనీ అన్నారు.

విద్యార్థి సంఘఅధ్యక్షులు శ్రీ యమ్. సుబ్బరాయలుశెట్టి కవికి నూతన వస్త్రాలు బహూకరించారు.

కార్యదర్శి శ్రీ టి. మునికృష్ణుడు వందనసమర్పించారు.

విద్యుచ్ఛక్తిఇంజినీరు కార్యాలయం

మదరాసు, డిసెంబరు 20: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుత్తిర్వుల సమసరించి మదరాసు నగరంలో మిగిలివున్న రెండు ప్రభుత్వకార్యాలయములలో ఒకటైన చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, తదనుబంధ కార్యాలయములు పట్టు పరిశీలనాధికారి, పర్చింగ్ ప్లాన్స్ అధికారి కార్యాలయములు రేపటి నుండి మూసివేసి మరల జనవరి ఒకటవ తేదీ నుండి కర్నూలు నుంచి పనిచేస్తాయి. ఇకపోతే విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీరు కార్యాలయములు కూడ కర్నూలుకు మారవలెనని ప్రభుత్వం పుత్తిర్వు ఇచ్చివుంది. కాని దానిమీద కర్నూలులో తగినంత వసతిలేని కారణమున నిర్ణయాన్ని పునర్విమర్శించ వలసిందిగా కోరిన సంగతి తెలిసిందే. ఇక్కడ కార్యాలయములలో విచారించగా ప్రభుత్వము నుండి నిర్దుష్టమైన పుత్తిర్వుల కొరకు ఎదురు చూస్తున్నట్లు తెలిసింది.

మద్రాసు సరిహద్దు

పటాస్కర్ నుంచి వర్తమానంలేదు

హైదరాబాదు, డిశంబరు 20: కేంద్ర న్యాయమంత్రి శ్రీ హెచ్. వి. పటాస్కర్ నుంచి వర్తమానం తమకు ఏమీరాలేదని. కనుక పరిహరించు సమస్య తేల్చే విషయంలో మద్రాసు వెళ్లే ప్రశ్నేలేదని తెలిపారు విశాఖపట్నంలో యీ నెల 30 న జరిగే భారతీయ శాస్త్ర విజ్ఞాన కాంగ్రెసు సమావేశంలో రాజకీయ విభాగానికి ప్రారంభంచే దుసేంపు వచ్చేవారం బయలుదేరి వెడుతున్నామన్నారు. అక్కడి నుంచి గుంటూరు వెళ్లవలసి వున్నదని చెప్పారు.

మండలి సంఘం తమ పని నిర్వర్తించడానికి కావలసిన సదుపాయాలు చేకూర్చడానికి అవసరమయ్యే వర్తమానం భారత ప్రభుత్వం తీసుకుంటోందని చెప్పారు.

ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేస్తున్న శ్రీ సూరి భగవంతం స్థానే ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా ఎవరిని నియమించాలో ఇంకా ప్రభుత్వం తేల్చుకోలేదని తెలియజేశారు.

తిరుపతిలో పింగాణి పరిశ్రమ కేంద్రం

తిరుపతి, డిసెంబర్ 18: చిన్నరకం పరిశ్రమల అభివృద్ధి పథకం క్రింద ఇక్కడ పింగాణి, కుమ్మరి, పరిశ్రమను నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసి స్థలంకోసం జిల్లా కలెక్టరు అన్వేషిస్తున్నట్లు తెలిసింది.

తత్వశాస్త్రవేత్త లనగా ఎవరు

అ. బా. తత్వవేత్తలసభలో డా॥ శాస్ ప్రసంగం

అన్నామలైనగర్, డిశంబరు 19: పదార్థాలు జ్ఞానాశాస్త్రము, తత్వశాస్త్రము పూర్తిగా పరిపక్వమైన సంకలువంటివికావు. పదార్థ విజ్ఞానశాస్త్రం లోకూడా కొంత చింతనం అంటూ వుంది. దాన్ని ఆశాస్త్రతత్వం అనవచ్చు. అట్లా ఈశాస్త్రతత్వం, సమగ్రమైన తత్వశాస్త్రం లోభాగమే అవుతున్నది. అయితే తత్వశాస్త్రం అన్నది, ఈ పదార్థ విజ్ఞానశాస్త్రంకన్నా విశిష్టమైనది అంటూ డా॥ రాజ్ విహారీదాస్ 81 అఖిలభారత తత్వశాస్త్ర మహాసభలో చేసిన తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. అనుభవాన్ని సంపూర్ణంగా తరిచి ప్రపంచాన్ని గురించి సమగ్రమైనటువంటి, చలోపభావరహితమైనటువంటి వైఖరి కుదుర్చుకొనగల్గిన వాళ్ళనే తత్వవేత్తలు అనాలి. ఇతరుల దగ్గరనుంచి తత్వవేత్తఎంతిన్నా నేర్చుకోవచ్చు. కాని అతను చెప్పే తత్వం విశిష్టంగా అతనిదే అయివుంటుంది; మతంలాగా కనిపిస్తాయి. అట్లా తత్వాన్ని గ్రహించినవారే తత్వవేత్తలు అవుతారు అని ఆయన చెప్పారు.

ఈ మహాసభలు నేటి నుంచి 22 దాకా జరుగుతాయి. ప్రొఫెసర్ హుమాయూన్‌కబీర్ దీన్ని ప్రారంభించారు. విదేశాలనుంచి ప్రొఫెసర్ విలియం గుడ్విన్, ప్రొఫెసర్ లాంబార్డీ, ప్రొఫెసర్ హాముద్దీన్, డా॥ మలల సేకర, శ్రీ ట్యూడర్ విసూ, శ్రీ ఝూర్జి ఇవాస్పు ప్రభృతులు వచ్చారు. దేశంలో అన్నిప్రాంతాల నుంచి బహుమంది ప్రతినిధులు వచ్చారు.

మధ్యప్రదేశ్‌లో గజదొంగల బెడద

గవర్నరు డా॥ పట్టాభి హామీ

భోపాల్, డిశం 18: మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో గజదొంగల సమస్యను పరిష్కారం చెయ్యడానికి త్వరలోనే పూనుకుంటుందని గవర్నర్ డా॥ పట్టాభి సీతారామయ్య ఈ రాష్ట్రం విధానసభను ప్రారంభిస్తూ అన్నారు.

కొత్తగా ఏర్పడ్డ ఈ హైదరాష్ట్రం అభివృద్ధికోసం తన ప్రభుత్వం ఏమి పనులు చేయబోతున్నదీ కూడా ఆయన ఈ ప్రసంగంలో వివరించారు. పూర్వంకన్నా నీటిపారుదల సౌకర్యాలను అధికం చెయ్యడానికి తన ప్రభుత్వం పూనుకుంటున్నదని, రెండో ప్రణాళిక కాలంలో 29 పెద్ద పథకాలను అమలుపరుస్తుందనీ, పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పథకాలను కూడా అమలు పరుస్తుందని చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

నక్షత్ర పరిశోధనకు కొత్త ఏర్పాటు

ఢిల్లీ, డిశంబరు 20: స్పష్టంగా కనుపించని నక్షత్రాలను పరిశీలించడానికి హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో క్రొత్త దర్పణాలను ఏర్పాటు చేస్తారనీ, ఇందుకు అవసరమైన మొత్తాన్ని విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంఘం ప్రత్యేకించిందనీ లోక్ సభలో శ్రీ గాది లింగన్న గౌడ ప్రశ్నకు విద్యాశాఖామంత్రి శ్రీ ఆజాద్ సమాధానం చెప్పారు.

విశ్వవిద్యాలయ నియంత్రణం

కలకత్తా, డిశంబరు 19: విశ్వవిద్యాలయ రంగంలో గూడా కుటుంబ నియంత్రణ విధానం అవసరమని విశ్వవిద్యాలయాల ఆర్థిక సలహా సంఘ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ చెప్పారు.

"దేశంలో యిప్పుడు 88 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ద్వితీయ ప్రణాళికా కాలంలో యివి అభివృద్ధి సాధించాలనీ, కార్యకలాపాలను విస్తృతం చేయాలనీ యివి పథకాలు రూపొందించాయి. అయితే వీటి సంఖ్య వృద్ధిపొందిన కొద్దీ యీ విశ్వవిద్యాలయాలకు లభించే ఆర్థిక సహాయం గూడా సన్నగిల్లుతుందన్న సత్యాన్ని విస్మరించరాదు. కాబట్టి యీవిషయంలో గూడా కుటుంబ నియంత్రణం అవసరం" అని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

ఆప్టే గురాజీ మృతి

మహారాష్ట్ర కాంగ్రెసు నాయకుడు

పూనా, డిసెంబరు 19: ప్రముఖ మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. యస్. ఆప్టే యీఉదయం మరణించారు. "ఆప్టే గురూజీ" అని వీరు ప్రసిద్ధి కెక్కారు. వీరి వయస్సు 70. శ్రీ ఆప్టే కోరిక ప్రకారం వీరిశవాన్ని ఆయుర్వేద మహావిద్యాలయానికి యివ్వటం జరిగింది.

శ్రేయోదాన ఉద్యమానికి వీరు చాలా కృషిచేశారు.

దక్షిణ రైల్వే

88 వ అఖిలభారత వైద్యసమ్మేళనము కొరకు తిరువేండ్రం సెంట్రల్ స్టేషనుకు ప్రయాణమగుచున్న ఆసంఖ్యాక ప్రతినిధులు, ప్రేక్షకుల వసతికొరకై 22.12.56 న మద్రాసు-ఎగ్మూరు నుండి తిరువేండ్రం సెంట్రలుకు ఈ క్రింది వేళల ప్రకారం 1, 2, 8 తరగతుల వసతితో ఒక ప్రత్యేక రైలు నడుపబడును.

మద్రాసు-ఎగ్మూరు	పోక	23.30	గంటలు	22.12.56
తిరుచినాపల్లి	రాక	08.30	,,	23.12.56
	పోక	09.00	,,	,,
దిండిగల్	రాక	11.30	,,	,,
	పోక	11.55	,,	,,
మధుర	రాక	13.15	,,	,,
	పోక	13.35	,,	,,
కొంగోట	రాక	19.50	,,	,,
	పోక	20.30	,,	,,
తిరువేండ్రం సెంట్రల్	రాక	04.10	,,	24.12.56

ఇందులో ప్రయాణము చేయదలచినవారు ఈ అవకాశమును వినియోగించుకొనగోరడమైనది.

మద్రాసు, 20.12.56. చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

ఈ రోడ్డు గుర్తు ఎమి తెలుపుతుంది?



దాని అర్థము వాలుగు రోడ్లు కలిసే చోటు.

అదే విధముగ. ద్వివిధ రక్షణయిచ్చే మోబిలాయిల్ రెట్టింపు తుప్రపరచే గుణము కలది. అఱుగుదల నుండి ఇంజనుకు రెట్టింపు రక్షణ యిస్తుందని యీ చిహ్నము సూచిస్తుంది.

ద్వివిధ రక్షణయిచ్చే

మోబిలాయిల్

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

(యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది. కంపెనీ పత్రుల పూర్తిగా పరిమితము)

హృదయాన్ని పులకరింపచేసే కానుక!

సొగసైన క్రొత్త డబ్బాలో ప్యారీ కంపెనీవారి మిఠాయిలు

ప్యారీ కంపెనీవారు యిప్పుడు వారి మిఠాయిలను రంగురంగుల క్రొత్త డబ్బాలో అమ్ముతున్నారు. సొగసైన 'గోపి కృష్ణ' బొమ్మ వేయబడి దివ్యముగా తయారైన యీ డబ్బాను కానుకగా యిస్తే అది అందరి హృదయాన్ని చూరగొంటుంది!



శ్రేష్ఠమైన మిఠాయిలను చవి చూడండి—ప్యారీ కంపెనీవారి మిఠాయిలను కొనండి!

PRS. 4342

ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.